

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 27 జూలై 2025



# పేదల అభివృద్ధికి మార్గం పీ4 పాలసీ..

## - బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను వేగవంతంగా గుర్తించండి

## - శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**లేపాక్షి, మేజర్ న్యూస్:** పేదల అభివృద్ధికి మార్గం - పీ4 పాలసీ.. బంగారు కుటుం బాలు, మార్గదర్శకులను వేగంగా గుర్తించి నమోదు చేయాలని.. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సూచిం చారు. శని వారం లేపాక్షి మండలం కంచి సముద్రంలో పీ4 కార్యక్రమంపై జరిగిన గ్రామసభలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు జారీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లా డుతూ పీ4 పాలసీ ద్వారా పేదల జీవితా ల్లో మార్పులు తీసుకు వచ్చి గ్రామాభివృద్ధి లో తమ వంతు కృషి చేయాలని పిలుపుని చ్చారు. గ్రామంలోని విద్యావంతులు, ఎన్నారై లు, ఉపాధ్యా యులు, సంపన్నులు.. ఇలా అన్ని వర్గాలు ఇందులో భాగస్వాములై పేదరిక నిర్మూ లనలో తోడ్పడాలని కోరారు. పీ4 పాలసీ కింద "బంగారు కుటుంబాల దత్తత", మార్గదర్శుల ఎంపిక, లబ్ధిదారుల నమోదు వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలి పారు. విద్యా, ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడినవారికి చేయూతనిస్తూ, వారి జీవితాలను ఉన్నత స్థానాలకు అవకాశం అందరికీ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద రిక నిర్మూలనను ముఖ్య లక్ష్యంగా చేసుకుని "జీరో పావర్టీ పీ4 పాలసీ" అమలుకు కృత నిశ్చయంతో ముంద డుగు వేస్తోందన్నారు. పబ్లిక్ (ప్రభుత్వం), ప్రజలు, దాతలు కలిసి పనిచేసే భాగస్వా మ్యంతో, సమాజం లో అట్టడుగున వున్న 20 శాతం పేద కుటుంబాలను, అత్యున్నతంగా ఉన్న 10 శాతం సంపన్నుల సహకారంతో అభివృద్ధి చేయడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొ న్నారు. ఈ మోడల్ ద్వారా వెనుకబడిన కుటుంబాలకు విద్య, ఆరోగ్యం, ఆర్థిక, జీవనోపాధి రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పి4 మోడల్‌లో భాగంగా గ్రామస్థాయిలో అసమానతలు తగ్గించేం దుకు, వనరులను సమర్థంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. పేదరికాన్ని తగ్గించ డమే కాక, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యమని అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ ఏదో రూపం లో మేలు చేసే ధోరణి పెరగాలని, ఉన్నవారు తమ శక్తి సామర్థ్యాన్ని అవసరమున్న వారికి అనుసంధానించి, పీ4 విధానాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

పీ4 పాలసీ కింద "బంగారు కుటుంబాల దత్తత", మార్గదర్శుల ఎంపిక, లబ్ధిదారుల నమోదు వంటి కార్య క్రమాలు చేపట్టాలని తెలిపారు. విద్యా, ఆరోగ్య, ఆర్థిక

మిగతా 2లో



# రెడ్ బుక్‌లో పేరు నమోదైన ఆ పోలీస్ అధికారికి రెడ్ కార్పెట్ వేశారు!!

## - ఆ అధికారిపై రాష్ట్ర యంత్రాంగంకు వెళుతున్న ఫిర్యాదులు?

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువగళం పాద యాత్ర సమయంలో ఆ పోలీస్ అధికారి నానా హంగామా సృష్టించారు. ప్రస్తుత మంత్రి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర లో అప్పట్లో కార్యకర్తల ఉద్దేశించి పాదయాత్ర నిర్వహిస్తున్న సంద ర్భంలో నానా హంగా మ సృష్టించి వాహ నాలకు ఉన్న మైకు లను తొలగించి ప్రసం గానికి అడ్డంకులను సృష్టించిన పోలీస్ అధికారికి ప్రస్తుతం శ్రీ సత్య సాయి జిల్లాలో రెడ్ కార్పొరేట్ వేయ డంపై సర్వత్ర విమ ర్శలు వ్యక్తమవు తున్నాయి. ఆ పాద యాత్ర సమయంలో నారా లోకేష్ సంబం ధిత పోలీసు అధికా రిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ప్రస్తుతం ఈ సర్కిల్ పరిధిలో పని చేస్తున్న సీఐ పేరును రెడ్ బుక్ లో నమోదు చేస్తున్నట్టు ఆనాడు ప్రకటించారు. రెడ్ బుక్ లో పేరు నమో దైన సదరు పోలీస్ అధికారికి పుట్టపర్తి నియోజకవర్గం లో అధికార పార్టీ నాయ కులు రెడ్ కార్పెట్ వేసి సర్కిల్ అధికారిగా నియమించడం పట్ల తెలుగుదేశం పార్టీ నేత లే ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి

మిగతా 2లో

# మిస్సింగ్..!

## - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్ఎంఓ సీళ్ల మిస్సింగ్

## - నిర్లక్ష్య వ్యవహారంపై సర్వత్రా విమర్శలు

## - సెక్యూరిటీ వైఫల్యమేనని తీవ్ర విమర్శలు

## - దొంగతనాలను ఆపరా? అంటూ ప్రశ్నలు..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ కు సంబంధించిన కీలక సీళ్ళు శనివారం అపహరించుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యంత పకడ్బందీగా జాగ్రత్తలతో లక్షల రూపాయలను వెచ్చించి ఇటీవల కాలంలో ప్రత్యేకమైన గాజు గ్లాసులను ఏర్పాటు చేసుకున్న వారి చాంబర్ లోని వారికి సంబంధించిన సీల్ల ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లుగా తీవ్రమైన విమర్శలు వెళ్ళు వెతుతు న్నాయి. ప్రధానంగా ఆర్ఎంఓ సీల్ తో పాటు గైనకాలజీ విభాగానికి సంబంధించిన కీలకమైన అధికారి ముద్రణను ఎత్తుకెళ్లినట్లు



మిగతా 2లో




## అక్రమ లే అవుట్‌పై పంజా విసిరిన పంచాయతీ అధికారులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఉన్న బెంగళూరు - బళ్ళారి హైవే పక్కనే ఉన్న ఓ అక్రమ లేవట్లు పై పంచాయతీ అధికారులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.. ఈ నేపథ్యం లోనే ఓ అక్రమ లేవటకు సంబంధించిన నెంబర్ రాయులను తీసివేశారు. అక్రమం గా లేవట్లు వేసి పంచాయతీ అనుమతి లేకుండా ఉండడంతో డిప్యూటీ ఎంపీడీవో యోగానంద ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, మహిళా పోలీస్ శ్వేత, ఇంజనీర్ అసిస్టెంట్ చంద్రలతో కలిసి లేవట్‌లో అక్రమంగా నిర్మించిన నంబర్ రాయులను పంచాయతీ కార్యదర్శి తొలగిం చేసారు.. అనుమతి లేకుండా ఏ ఆక్రమ లేఔట్ అవుట్ నిర్మించిన పంచాయతీ వ్యవస్థ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.. వారికి ఏవైనా సందేహాలు ఉంటే అహు డా సమస్యకు వెల్లి అనుమతి తెచ్చుకోవాలని కార్యదర్శి వెంకటరమణ తెలిపారు.

## 31లోగా మొబైల్ యాప్ ద్వారా పంటల బీమా ప్రీమియం సొమ్మును చెల్లించండి - ఏవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ప్రవేశపెట్టిన పంటల భీమా ప్రీమియం సొమ్మును ఈనెల 31 లోపు మొబైల్ యాప్ ద్వారా చెల్లించాలని ఏవో వెంకటకుమర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీమా చెల్లించాలకునే రైతులు తమ సెల్‌ఫోన్‌లోని మొబైల్ ప్లే స్టోర్ నుండి ఏఐడిఈ యాప్ డౌన్‌లౌడ్ చేసుకుని పోర్టల్ లాగిన్ ఐడి. ఏపిపి మొబైల్ నెం. 9014896363, పాస్ట్‌వర్డ్ :o5434952 లాగిన్ చేసుకుని బీమా ప్రీమియం సొమ్మును రైతులు చెల్లించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9014896363, 7989601340కు సంప్రదించాలని ఏవో తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



గుత్తి, మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా గుత్తి ప్రొహిబి షన్ , ఎక్సైజ్ స్టేషన్ పరధిలోని నవోదయం 2.0లో భాగంగా గుత్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె ఉమాదేవి వారు వారి సిబ్బంది, గుత్తి మండలం లోని పి ఎర్రగుడి గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించగా, 12 లీటర్ల నాటు సారా మరియు కర్ణాటక రాష్ట్రానికి చెందిన 106 (90 ఎం.ఎల్ ) టెట్రా ప్యాక్ ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ మధ్యం ను స్వాధీనం చేసుకోని కర్నూలు జిల్లా తుగ్గలి గ్రామానికి చెందిన ఎరుకల పద్మావతి పై కేసు నమోదు చేసి రాజశ్రీ గుత్తి మేజిస్ట్రేట్ వద్ద రిమాండ్ నిమిత్తమై హాజరు పరచడమైనది. నకిలీ మద్యం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం, సుపీరియర్ లిక్కర్ నాటుసారా తయారు చేసిన, అమ్మకం చేసిన, రవాణా చేసిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు అందించాలని తెలిపినారు, పై తెలిపిన నేరాలకు పాల్పడిన యెడల అట్టి వ్యక్తుల పై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకొనబడును. ఈ దాడులలో గుత్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె ఉమాదేవి, సబ్ ఇన్స్పెక్టర్ పి గోపాల్, హెడ్ కానిస్టేబుళ్ళు సి వెంకటనారాయణ, నాగవేణి వెంకటేషులు, నరసింహరాజు, కానిస్టేబుళ్లు శివయ్య, సునీత పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా మరియు నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో... జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో ఆయా పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు ఈరోజు తెల్లవారుజామున నుండీ నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి గంజాయి- అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , శక్తి యాప్ , డయల్ - 100, సిసి కెమేరాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై అవగాహన చేశారు. అంతేకా కుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.




## మిస్సింగ్..!

మొదటి పేజీ తరువాయి

తీవ్రమైన దుమారం జరిగింది. దీంతో తమ వీధులను సైతం వదులుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు సిసి ఫుటేజ్ లలో వెతుకులాడే పని చేపట్టారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 120 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉండగా, అత్యంత కీలకమైన అత్యంత జాగ్రత్తగా వ్యవహరించే ఉన్నత అధికారికి సంబంధించిన కీలకమైన వాటిని ఎత్తుకెళ్లడంపై తీవ్రంగా విమర్శిస్తున్నారు. గతంలోనూ ఇక్కడ ఛాంబర్ నుంచి లక్షల విలువ చేసే టీవీని ఎత్తుకెళ్లారని వాటికి సంబంధించి ఇప్పటివరకు దొంగతనం జరిగిందని కనీసం ఫిర్యాదు కూడా చేయకుండా తీవ్రంగా నిర్లక్ష్యం చేసిన వైనం మరోసారి కనిపించింది. దీంతో అప్రమతమైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యాధికారులు శనివారం సాయంత్రం వారికి సంబంధించిన సీళ్ల ను వారి అత్యంత జాగ్రత్తగా తమ వెంట తీసుకెళ్లారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ వ్యవహారంపై అధికారుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్రంగా విమర్శిస్తున్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నీచమైన వ్యవహారం

ఈనెల 8వ తేదీన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పేషంట్ కు సంబంధించిన అతని సహాయకుడిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధులు నిర్వహించే ఇద్దరు సిబ్బంది పక్కకు తీసుకువెళ్లి అతనితో అనుచిత వైఖరి ప్రదర్శించినట్లుగా తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు వెళ్లడంతో ఆయన ఈ వ్యవహారంపై సీరియస్ గా వ్యవహరించారు. దీంతో ఈ అంశానికి సంబంధించి విచారణ చేపట్టిన అధికార యంత్రాంగం వారి మధ్య నెలకొన్న అనైక్యత కారణంగా వారు యుద్ధాలు చేసుకునే పరిస్థితి నెలకొంది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మొత్తం వ్యవహారం తప్పు దోవ పట్టిన నేపథ్యంలో దానిని గాడిలో పెట్టాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ ఇటీవల సందర్శించిన వ్యవహారం కూడా చోటుచేసుకుంది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఈ అంశం అత్యంత చర్చనీ అంశముగా కొనసాగుతోంది. ఆసుపత్రికి వచ్చేవారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

### దొంగ దొరికాడు..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో వివిధ వైద్య విభాగాలకు సంబంధించిన సీళ్ల ను దొంగిలించిన దొంగను పట్టుకున్నారు

హొమియోపతి హౌస్ సర్జన్ గా వ్యవహరిస్తున్న అతనే దొంగిలించాడు

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో వివిధ వైద్య విభాగ అధిపతులకు సంబంధించిన సీళ్ల ను హొమియోపతి హౌస్ సర్జన్ గా వ్యవహరిస్తున్న షారుక్ అహ్మద్ దొంగిలించాడని సిసి ఫుటేజ్లా ఆధారంగా గుర్తించడం జరిగిందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం శనివారం రాత్రి తెలియజేశారు. ఆయా విభాగాలలో కీలకంగా ఉన్న వైద్యాధికారులకు సంబంధించిన వాటిని అతను దొంగిలించినట్లుగా సీసీ ఫుటేజ్ లలో లభ్యమైన ఆధారాలను పరిశీలించిన అనంతరం నిర్ధారించామని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలాంటి దొంగతనాలు జరుగుతున్న ఉన్నతాధికారులు కనీస పర్యవేక్షణ చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైనాన్ని పూర్తిగా భిన్నమైన వ్యవహారంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ప్రత్యేక చొరవతో దొంగిలించిన అతనిని అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. సంబంధిత అధికారులు కూడా పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

## పేదల అభివృద్ధికి మార్గం పీ4 పాలసీ..

మొదటి పేజీ తరువాయి

రంగాల్లో వెనుకబడి నవారికి చేయూ తనిస్తూ వారి జీవి తాలను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేం దుకు కృషి చేయాల న్నారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలనుకునే ప్రతిభావంతులు పేదరికం కారణంగా వెనుకబడిపోకూడదని, వారికి చేయూతనిస్తే అద్భుతాలు సాధించ గలరని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి వర్గం భాగస్వామిగా మారాలని, అందరి భాగస్వామ్యంతో పీ4 మోడల్ విజయవంతం అవుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగ లక్ష్మమ్మ, లేపాక్షి తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపిడిఓ నరసింహ మూర్తి, అధికారులు, పాల్గొన్నారు.

## రెడ్ కార్పెట్ వేశారు!!

మొదటి పేజీ తరువాయి

నారా లోకేష్ ను అడ్డు కొని హంగామా సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా సంచల నంగా మారిన ఆ సీఐ సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలో సర్కి ల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరిం చిన నాటి నుంచి రెడ్ బుక్ లో పేరు నమోదైన సదరు అధికారికి సర్కిల్ అప్పగించడం.. ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు అండగా ఉన్న నేతల కొంతమందికి అను కూలంగా వ్యవహరిస్తు న్నట్లు చర్చించు కుంటున్నారు. సర్కిల్ పరిధిలో మద్యం, పేకాట, వంటి అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కు పాదం తో అణిచివేయాల్సిన అధికారులు అవి ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మండలంలో పలు గ్రామాలలో కడప, పులివెందుల, బెంగ ళూరు వంటి ప్రాంతాల నుంచి పేకాట రాయు లు ఇక్కడికి వచ్చి, స్థావరాలు ఏర్పాటు చేసుకొని పేకాట ఆడుతున్న పట్టించు కోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి ఇక్కడికి వచ్చి పేకాట రాయులు జల్సాలు చేస్తున్న పట్టించుకోలేదన్న విమర్శలు వ్యక్తం అవు తున్నాయి. పోలీస్ శాఖలో ఏ అధికారి తప్పు చేసిన ఆ మచ్చ ప్రభుత్వానికి, ముఖ్యం గా ప్రజా ప్రతినిధులకు వస్తుంది. అధికారం లోకి వచ్చి ఏడాది అవుతున్న పోలీస్ స్టేషన్ కు సబ్ ఇన్స్పెక్టర్ లేకపోవడం, అనేక విమర్శలు స్థానికుల నుంచి విమర్శలు వినిపిస్తు న్నాయి. కనీసం సర్కిల్ పరిధిలో ఏమి జరుగుతుందో ఉన్న తాధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని తెలుసుకోకపోవడం శోచనీయం. అధికా రులు-ప్రజా ప్రతిని ధులు చూసి చూడ నట్టు వ్యవహరి స్తున్నారా? అన్న సామాన్యులలో సైతం ఉత్పన్నం అవుతు న్నాయి. సర్కిల్ పరిధి లో పలు సంఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ జిల్లా స్థాయి అధికారులు అంతా సవ్యంగా ఉంది అని అనుకుంటున్నారో వారికే తెలియాలి. ఏదిఏమైనా ఆ సీఐ వ్యవహార శైలి కారణంగా సర్కిల్ పరిధిలోని మండలాల స్థానిక నాయకులు సైతం తీవ్ర విమర్శలకు ఇప్పిస్తున్నారు. ఆయనను బదిలీ చేయాలంటూ పలువురు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై సైతం ఒత్తిడి తీసుకువచ్చే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## బాబు షూరిటీ... మోసం గ్యారంటీ కార్యక్రమం

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని గాజులవారిపల్లి తండా, సామాలగొంది, కురుమామిడి గ్రామ చాయతీల లో శనివారం కదిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త బి.ఎస్ మక్బుల్ అహ్మద్ ఆదేశానుసారం బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమా న్ని మండల కన్వీనర్ గజ్జల. రవీందర్ రెడ్డి, మండల నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత ఎన్ని కల్లో ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని, ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినప్పటికీ అభివృద్ధి శూన్యమని, గత వైకాపా ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలుకు పెద్దపీట వేశారని చంద్రబాబు నాయుడు మాత్రం సూపర్ సిక్స్ అని ప్రజలకు మోసపూరిత హామీలను ఇవ్వడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎండగట్టే విధంగా ప్రజల్లోకి తీసుకొని వెళు



తున్నామన్నారు. సూపర్ సిక్స్ ద్వారా 14 నెలల కూటమి పాలనలో ప్రజలకు ఎంత మేరకు నష్టం వాటిల్లిందో తెలిపేందుకే వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు బహిర్గతం చేసేందుకు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా వైస్ కన్వీనర్ వై.వీ శంకర్ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల. లక్ష్మీనరసింహా గౌడ్, ఎంపీటీసీ ఇక్బాల్, డాక్టర్ ఖాజావలి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ శుభాకాంక్షలు

**- భారతీయ జనతా యువమోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** దేశం కోసం మరణించిన నా దేశ సైనికులారా మా కోసం మళ్లీ పుట్టాలి మా వీర జవానులారా అని భారతీయ జనతా యువమోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ కార్గిల్ విజయ్ దివస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణే తమ ఊపిరిగా తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని రక్షించుకుంటున్న నా దేశ సైనికులందరికీ నా సలామ్ అని, కార్గిల్ యుద్ధం అధికారికంగా 1999 జూలై 26న ముగిసిందన్నారు. ఈ పోరులో 559 మంది భారత సైనికులు వీర మరణం పొందారని, 1536 మంది సైనికులు గాయపడ్డారన్నారు. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ భారత్ ప్రతి యేటా జూలై 26న విజయ్ దివస్ నిర్వహిస్తుందన్నారు.

## టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంప్ కార్యాలయం నందు టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా గుంతకల్లు పట్టణ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచలపాడు వెంకటేశ్వర్లు, మురళి లాలా స్వామి, గోవిందు, యుగంధర్, కాంట్రాక్టర్ గోపాల్, కౌన్సిలర్ మెహర్ నిషా, మద్దిలేటి, మస్తాన్, సుధా, ఆలూరు వీరేష్, వినోద్ కుమార్, రాము, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. అనురాగ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం : టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు స్వయంగా వడ్డించి అన్నదానం చేశారు. వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. వారికున్న ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం జన్మదిన సందర్భంగా అనురాగ వృద్ధాశ్రమ నందు ఉన్న వృద్ధులకు అన్నదానం చేస్తూ, ఉంటానని వారికి వస్తున్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంటానని ఈ సందర్భంగా బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు.

## బెలుగుప్పలో "బాబు షూరిటీ - మోసం గ్యారంటీ"



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసు తోటలో బాబు షూరిటీ, మోసం గ్యారెంటీ శనివారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని అనంతరం మాట్లా డుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు గత ఎన్నికల సమయంలో ప్రజలకు సూపర్ సిక్స్ అని హామీలు ఇచ్చి అవి చేయకుండా ప్రజలను మోసం చేశాడని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటువేసి కార్యక్రమం చేస్తున్నాడని మనం రీకాలింగ్ మ్యాన్ పోస్ట్ చంద్రబాబు నాయుడు అనే కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి ఆయన చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయాలని విశ్వేశ్వర రెడ్డి కార్యకర్తలకు నాయకులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు, సర్పంచులు, ఎంపిటీసీలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు కారని ర్యాహక కార్యదర్శులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపల్లి గుప్తనిధుల వేటలో 12మంది అరెస్ట్

**- ఇత్తడి వస్తువులు,జెసిబి, రెండు కార్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రుద్రంపల్లి గ్రామంలో బిసిల మల్లప్ప గుడికి వెళ్లే దారిలో ఉన్న ఓ వ్యవసాయ తోటలో గురువారం అమావాస్య రోజున గుప్తనిధులు తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న కుందుర్పి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఒక జెసిబి, రెండు కార్లు ద్విచక్ర వాహనాలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 12మందిని అదుపులోకి తీసుకోగా ముగ్గురు పారిపోయారని కుందుర్పి ఎస్ఐ నగేష్ తెలిపారు. గురువారం జరిగిన గుప్తనిధుల వేటలో రెండు రోజుల తర్వాత విలేకరులకు ఇచ్చిన సమాచారంలో కుందుర్పి ఎస్ఐ నగేష్ మాట్లాడుతూ గుప్త నిధులు తవ్వుతున్న రహస్య సమాచారాన్ని సేకరించిన తాము అక్కడున్న వాహనాలతో పాటు కంబదూరు, అనంతపురం, కేరళకు చెందిన 12మందిని అదుపులోకి తీసుకున్నామని వారితో పాటు గునపాలు, పారలు, ఇత్తడి గంటలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## ప్రతిభ కనబరిచిన ఇంటర్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం



**ఉరవకొండ, మేజర్ న్యూస్:** స్థానిక కరి బసవ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో ఇంటర్ పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఇటీవల ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థులకు శనివారం నగదు సాయం అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు హెచ్. ఈశ్వరప్ప, రమాదేవి, కళాశాల ఇన్చార్జ్ ప్రధాన చార్యులు రమేష్ హాజరయ్యారు. కళాశాలలో 1987 - 89 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో బాలురు, బాలికల కళాశాలలో బైపిసి, ఎంపీసీ ఇంటర్ ఫలితాలలో ప్రథమ, ద్వితీయ స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున నగదు సాయం అందజేశారు. యు హర్షవర్ధన్ 950, ఏ అంజి 940, ఎం. లలిత 960, మహిమ జ్యోతి 926 మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు రూ.20వేల నగదు సాయం అందించి వారిని పూర్వ విద్యార్థులు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శశికళ, సాకె భాస్కర్, మాధవి లత, తాటికొండ వెంకట్, వెంకటేష్ బాబు, విజయ్ కుమార్, రామాంజనేయులు, కృష్ణమూర్తి, భీమ లింగ, విశ్వేశ్వర బాబు పాల్గొన్నారు.

## సంపన్నులు ముందుకొచ్చి పేదలకు చేయూత అందించాలి

**డిప్యూటీ ఎంపిడిఓ సతీష్ కుమార్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామస్థాయిలో నిరుపేదలను ఆదుకొని వారికి చేయూత అందించేందుకు మార్గదర్శులుగా ముందుకు రావాలని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. మండలంలోని ఇంద్రావతి గ్రామంలో శనివారం పీ4 కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు డిప్యూటీ ఎంపీడీవో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. గ్రామంలో నిరుపేదలను గుర్తించి అందులో కనీసం 5 నుంచి 10మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో ఉన్న ఉన్నత స్థాయి కుటుంబా లు వారికి అవసరమైన తోడ్పాటు అందించి, వారి జీవన స్థితిగతులు మెరుగుపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామ సభలో పేద వివరాలు సేకరించి వారిలో 5 బంగారు కుటుంబాలను ఎంపిక చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, సుధాకర్, రామాంజనేయులు, గోవిందు, విజయ్, ఎర్రి స్వామి, బి గోవిందు, సంజప్ప, గోవిందు, సచివాలయ పంచాయతీ కార్యదర్శులు యుగంధర్, ఆశిర్ బాబు, వీఆర్వో అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీవాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్ కుమార్, ఉద్యాన సహాయకులు గిరీష్ కుమార్ రెడ్డి, గ్రామ సర్వేయర్ అనిల్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహిం చారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూల మూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తు లకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి ఉత్సవ మూర్తులను ఆలయ ము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. తదన ంతరం ప్రాకా రోత్సవం నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఉత్సవ మూర్తులను ఆలయ ముఖమంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, నరసింహులు, ప్రకాష్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## స్థల విషయంపై గొడవ

**చేతి వేళ్లను కొరకడంతో తెగి క్రిందికి పడిన వేలు**





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక తాండ గ్రామంలో దొడ్డి స్థల విషయంలో శ్రీరామ్ నాయక్, చంద్ర నాయక్ అనే ఇద్దరు వ్యక్తుల మధ్య శుక్రవారం రాత్రి గొడవ జరగడం జరిగింది. ఈ గొడవలో చంద్రనాయక్, శ్రీరామ నాయక్ ఎడమ చేతి చూపుడువేళ్లను సగం వరకు కోరకడంతో వేలు ఊడి కింద పడిందని ఈ సంఘటనపై శ్రీరామ్ నాయక్ భార్య సావిత్రి బాయి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏఎస్ఐ రాందాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

## పేదరికాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎంపీడీవో రవి ప్రసాద్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా పేదరికం సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద ముష్టూరు గ్రామంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బంగారు కుటుంబాల ఎంపికకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పీ4 లక్ష్యాన్ని గ్రామసభకు వివరించారు. . పేదలకు చేయూతల అందించేందుకు ఉన్నత స్థాయి కుటుంబాలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో కనీసం 5 మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేసి, మార్గదర్శల ద్వారా వారికి అవసరమైన చేయూత అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చంద్రబోస్, రామకృష్ణ, మండల పరిషత్ ఏవో శంకర్, సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ఆశీర్ బాబు, యుగంధర్, వీఆర్వో అరుణ, గ్రామ సర్వేయర్లు రామ్ రహీం, అరుణ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్ కుమార్, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, వ్యవసాయ నాయకురాలు రాధిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి లడ్డు పడిపూజ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం బెంగళూరు రోడ్డు శ్రీ అనంతేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం తొలి శనివారాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామికి లడ్డు పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తులసి అర్చన ప్రత్యేక అలంకరణ అనంతరం మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు. కార్యక్రమంలో శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం ట్రస్ట్ అధ్యక్షులు జూటూరు అరవింద్, కార్యదర్శి కలవల మల్లికార్జున, ట్రెజరర్ చిందలూరు ప్రసాద్, ఉపాధ్యక్షులు దేవరాజ్, జూటూరు మహేష్ బాబు, చెన్నకేశవులు, లక్ష్మీనారాయణ, చింతలూరు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీలక్ష్మీనవ నారసింహ స్వామికి శ్రావణ మాసం తొలి శనివారం సందర్భంగా ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో అధిష్టించి ఊరేగించారు. తదనంతరం మహామంగళహారతి, తీర్థప్రసాదం గావించారు. ఈ సందర్భంగా భక్తులకు బళ్లారికి చెందిన పసుపులేటి సూర్యప్రకాష్, భార్య రాధ దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు బీఎన్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారులు సత్యనారాయణ, నరసింహులు, కార్యదర్శి గురుప్రసాద్, అకౌంటెంట్ వెంకటేశులు, సభ్యులు కమలాక్షుడు, గురునాథ్ రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, ఆనందరెడ్డి, చౌడప్ప, వెంకటేశులు పాల్గొన్నారు.

## నెలఖారులోగా బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి చేయాలి -ఎంపిడివో



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న పీ 4 కార్యక్రమం అమలులో భాగంగా అనంతపురము రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ బంగారు కుటుం బాల ఎంపిక ఈనెల నెలఖారులోగా పూర్తి చేయాలని ఎంపిడివో దివాకర్ సూచించారు. శనివారం అనంతపురము మండల పరిషత్ కార్యాల యంలో ఆయన పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివాకర్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలోనూ పీ4 సర్వేలో పేదరికం, కుటుంబ ఆదాయం, ప్రభుత్వం నిర్దేశించిన అంశాల ఆధారంగా బంగారు కుటుంబాలను అర్హులనే ఎంపిక చేయాలని సూచించారు. గ్రామాల్లో పి4సర్వే పారదర్శకంగా చేపట్టాలని...బంగారు కుటుం బాలకు అర్హతకు ఇంకా ఎవరైనా ఉంటే ఆ కుటుంబాలను అర్హులుగా ఎంపిక చేయాలని ఎంపిడివో తెలియజేశారు. ఈ సమావేశంలో డిప్యూటి ఎంపీడీవో వెంకట నాయుడు, పి4 ప్రత్యేక ట్రైనర్ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ జట్లు ఎంపిక



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆగస్టు నెలలో నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టీమ్ కు సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు గర్ల్స్ టీమ్ అంజలి, వైజయంతి ,సుస్మిత, అక్షయ, దీపిక ,అమీనా, నానిక, మౌనిక, హిందూ, వాణి, యశస్విని, అనూష, శ్రావణి, బాయ్స్ టీమ్ సిద్ధార్థ, నవీన్ కుమార్,మోహిత్, జస్వంత్, రిషి, గిరీష్, అభిలాష్, హేమ సాయి, ధర్మతేజ, నీరజ్ సాయి, పవన్, సాయి సాత్విక్ ,చక్రిలు ఎంపికయ్యారు. సెక్రటరీ అమర్,పీడీ లు గట్టు నాగరాజు, నాగమణి, కోటప్ప, జ్యోతి , ఓబుల్ పతి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ సిద్దరాంపురం హెచ్ఎం నీరజ, నాగేంద్ర ప్రసాద్, బాలకృష్ణ, కోమల విద్యార్థులను అభినందించారు.

## హాస్టల్స్‌ను తనిఖీ చేసిన తహసిల్దార్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న బాలికలు , బాలల హాస్టల్స్ ని శనివారం ఆకస్మికంగా ఎమ్మార్వో నరసింహులు తనిఖీ చేశారు హాస్టల్ పరిసరాలను పరిశీలించి వసతులకు సంబంధించి హాస్టల్లో ఇబ్బందులు ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులు తినే భోజనంలో నాణ్యత తోపాటు పరిసరాల పరిశుభ్రతలోపించకూడదని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహులు తో పాటు వీఆర్వో వేణుగోపాల్ వీఆర్ఏ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నేతలవి దిగజారుడు రాజకీయాలు

### - ఫ్లెక్సీలపై కూడా రాజకీయమేనా? - నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలో కూటమి నేతలు పోలీసులను అడ్డుపెట్టుకుని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.నగరంలో రాష్ట్ర మైనార్టీ విభాగం సెక్రటరీ తబ్రేజ్ జన్మదినం సందర్భంగా ఆయన సన్నిహితులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు.విషయం తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర పాలక సంస్థ నుండి అన్ని అనుమతులు తీసుకుని మైనార్టీ యువజన విభాగం నాయకుని స్నేహితులు ఆప్యాయంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. అన్ని అనుమతులు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూటమి నేతల ఒత్తిడితో కొన్ని తొలగిస్తే పోలీసులు కూడా ప్రొసీడింగ్ కాఫీ చూపించమంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నారన్నారు.పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, అందరికి సమ న్యాయం చేయాలని సూచించారు. కిందిస్థాయిలో కొందరు అధికారులు అధికార పార్టీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్న తీరుపై జిల్లా ఎస్పీ కూడా దృష్టి సారించాలన్నారు.గతంలో ఎందరో నగరంలో ఎమ్మెల్యేలుగా పని చేశారని గతంలో ఎన్నడూ లేని రీతిలో గత 13 నెలలుగా నగరంలో దిగజారుడు రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు.. ఫ్లెక్సీలకు కూడా భయపడుతున్నారు అంటే ఎంత అభద్రతా భావంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఉన్నారో గమనించవచ్చునన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో స్వేచ్ఛయుత వాతావరణం నగరంలో ఉండేదని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో బుద్ధిచెపుతారని ఆయన హెచ్చరించారు. మేయర్ వెంట కార్పొరేటర్ కమల్ భూషణ్, మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకురాలు ఖమర్ తాజ్,నాయకులు షకీల్ ,దాదు,ఆధామ్, ఫరూక్,ఇనయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన ఏపిజెఎస్ఏ నాయకులు




కొత్తచెరువు, మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు శనివారం జిల్లా ఎస్పీ. వి. రత్న ను మర్యాద పూర్వ కంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని సాయి ఆరామంలో కలిసి క్రీడా పోటీలు నిర్వ హణకు గుర్తుగా మొ మెంటును అందజే శారు. ఈ కార్యక్రమం లో అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్య క్షులు ఓబుళంపల్లి రామకృష్ణ, పుటపర్తి నియోజకవర్గ అధ్య క్షులు చాపిరెడ్డి హరీ ప్రసాద్, గౌరవా ధ్యక్షులు సివిఆర్ సూరి, ప్రధాన కార్యదర్శి డి. కేశవయ్య, ధర్మవరం నియోజక వర్గ నాయకులు మేడాపురం కేశవ, కనుముక్కల చిరంజీవి , అనంత శిఖరి మురళి కృష్ణ, ఉపాధ్యక్షులు షేక్షావలి ప్రచార కార్యదర్శి నూర్ భాషా కోశాధికారిఎన్ ఎన్ నరసింహులు, కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు గూడా శ్రీనివాసులు, గంగాధర్, అంజి ప్రసాద్, షేక్ గౌస్ బాషా, నాగరాజు, మహేష్, అంజి, మహేష్, తదితరులు కలిసిన వారి లో ఉన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల ఉద్యోగులతో కలుపుకొని ఆటవి దుపుగా ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, అంతే కాకుండా అన్ని శాఖల ఉద్యోగులు వృత్తిరీత్యా బిజీ బిజీగా గడపడమే కాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసు కోవాల్సిన అవసరం ఉందని, అందుకోసం క్రీడ పోటీలు నిర్వ హించడం మా ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశ్యంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో పోలీస్ అధి కారులు కూడా భాగ స్వాములు కావాలని ఈ సందర్భంగా ఎస్పీని వారు కోరారు. ఎస్పీ సానుకూలంగా స్పందించి పోలీస్ శాఖ నుంచి తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొంటామని హామీ ఇచ్చారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారంటీపై విస్తృతస్థాయి సమావేశం



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలో భగవతి ఫంక్షన్ హాల్ నందు ఉరవకొండ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేరకు "బాబు బ్యూటీ-మోసం గ్యారంటీ" పై శనివారం రోజున ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు చేస్తున్నటువంటి మోసాన్ని ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని అలాగే చంద్రబాబు మాసాలపై గ్రామస్థాయి నుండి ప్రజలను చైతన్య పరిచే దిశగా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బాబు చేస్తున్న మోసాలు అబద్దాలపై వైఎస్ఆర్ కార్యకర్త, అనుబంధ సంఘం నాయకులు వైఎస్ఆర్ సీపీ శ్రేణులతో కలిసి గ్రామస్థాయి లో పెద్ద ఎత్తున విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై కుటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో ఇల్లు ఇల్లు తిరుగుతూ వివరించే కార్యక్రమం చేపట్టాలని ఆయన అన్నారు. సమావేశపు అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలలో నియమింపబడిన వారికి నియామక పత్రాలు కూడా వై.విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మిగతా స్థాయి గ్రామీణ సాయి నియామక పత్రాలు కూడా త్వరలోనే పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కూడేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎంపీపీ వైస్ ఎంపీపీలు సర్పంచ్ లు. ఎంపీటీసీ లు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,సభ్యులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అనంతకు విచ్చేసిన ఎమ్మెల్సీ రామచంద్రయ్య

### మర్యాదపూర్వకంగా కలిసిన బలిజ సంఘం నాయకులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ రామచంద్రయ్య శనివారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేసిన ఆయనను రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు తొండపు నాటి శంకరయ్య ఆధ్వర్యంలో బలిజ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బలిజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధ్యక్షులు శంకరయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు పాముదాయ్ వెంకటేష్, యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ ఎమ్మెల్సీ రామచంద్రయ్య దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు సురేష్, రంగనాయకులు, పావురాల శేఖర్, గుర్రం నాగభూషణం, మధుసూదన్, నాగరాజు, నాగభూషణం, పరంధాముడు, రవి, గురుమూర్తి, నాగేంద్ర, రాజేష్, సురేష్, రఘు, దినేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల విపత్తును నివారించేందుకు అవగాహన

### - అనంతపురం జిల్లా ఈగల్ సెల్ అధికారులు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గంజాయి మరియు మాదకద్రవ్యాల (డ్రగ్స్) విపత్తును నివారించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి వివరించడంతో పాటు, యువత గంజాయి వంటివాటికి బలి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈగల్ సెల్ , అధికారులు , సంబంధిత శాఖల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. విద్యార్థులకు 1972 ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అనుమానాస్పద సమాచారం అందించవచ్చని తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రేరణాత్మక కథనాలు, జీవన పరిరక్షణ కోసం చేపట్టవలసిన జాగ్రత్తలు గురించి కూడా వివరించారు. యువత మాదకద్రవ్యాలకు ఎప్పటికీ దూరంగా ఉండాలని, "డ్రగ్స్ ఒద్దు బ్రో" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కార్యక్రమం ద్వారా స్పష్టంగా తెలియజేశారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన తలారి సత్య బ్రూస్లీ



అనంతపురం, మేజర్ న్యూస్ : సబ్ జూనియర్ 16 కేజీల విభాగంలో అనంతపురానికి చెందిన తలారి సత్య బ్రూస్లీ అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా పలువురు బ్రూస్లీని అభినందించారు. విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ప్రారంభమైన 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ - 2025 పోటీలకు ప్రత్యేక అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచ్చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడల్లో ప్రతిభచూపి పతకాలు సాధించాలంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి పుట్టిన ఊరుకు జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారించడం జరిగిందని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, కెరీర్ పరంగా ఉన్నతంగా ఎదగాలన్నారు. 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ - 2025 పోటీలు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరుగుతాయని కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దేశం లోని వివిధ రాష్ట్ర ల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ దొనేపూడి శంకర్, కార్యదర్శి ఎల్.శివభాస్కర్, ఏపీటీఏఈసీ సభ్యులు పి.బాలకృష్ణ మరియు శ్రీరామ్ భగత్, రామాంజి నేయులు, వీరబసవయ్య,మౌలా, మంజు భవాని పాల్గొన్నారు.

## చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

### - పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని డబుల్ ఇంజన్ సర్కార్ ( కూటమి ప్రభుత్వం ) నిలబెట్టుకోవాలని రాయదుర్గం వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి అన్నారు.. శనివారం హీరేహాళ్ మండలంలోని సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి స్వగృహంలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మెట్టు వ్యాఖ్యానించారు.. అంతేకాకుండా వందల హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు నిరుద్యోగ భృతి ఎక్కడ, మహిళలకు నెలకు 1500 ఎక్కడ, ఇంటింటికి ఉద్యోగం ఎక్కడ అంటూ పలువురు వైసీపీ నాయకులన్నారు.. అనంతరం పార్టీ పటిష్టతకు క్రమశిక్షణకు వైయస్ జగన్ ఆదేశాలతో పాటించాలన్నారు.. రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతంగా చేయాలని నాయకులకు కార్యకర్తలకు మెట్టు సూచించారు.. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు హసీనాబాను, మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, బీసీ సెల్ తాలూకు అధ్యక్షుడు తొండ వెంకటేశులు, జిల్లా కార్యదర్శి సందీప్ పటేల్, ఎస్టీ సెల్ కార్యదర్శి భోజరాజు నాయక్, సీనియర్ నాయకులు మైనార్టీ రామ్ తుల్లా, సింగాడి జగదీష్, మురడి పద్మనాభరెడ్డి, హీరేహాళ్ సర్పంచి లక్ష్మి, బూత్ కమిటీ అధ్యక్షుడు అంజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు హెచ్ కె హనుమంత్ రెడ్డి, సింగాడి మంజునాథ్, జిల్లా యూత్ కార్యదర్శి మంజునాథ్, చర్లపల్లి సర్పంచ్ పరమేష్, జయరాం రెడ్డి, ఎర్రి స్వామి, గంగిరెడ్డి, దొడగట్ట ఆంజనేయులు, తిమ్మాలాపురం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..



# చంద్రబాబు, కరువు... కవల పిల్లలు

### - బాబు షూరిటీ ... మోసం గ్యారెంటీ నిరసనలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

అమడగూరు ,మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఎప్పుడు కరువు కాటకాలు వచ్చినా కరువుకు.. కవల పిల్లలని చంద్ర బాబు గుర్తుకొస్తారని పుట్టపర్తి మాజీ ఎమ్మె ల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దుద్దికుంట శ్రీధర్ రెడ్డి జోష్యం చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో బాబు షూరిటీ.. మో సం గ్యారెంటీ కార్య క్రమంలో భాగంగా మండల స్థాయి కార్య కర్తల సమావేశానికి భారీ సంఖ్యలో కార్య కర్తలు నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజర య్యారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలో ఉంటే కరువు వెంటాడు తుందని, కరువు, చంద్రబాబు కవల పిల్లలు లాంటి వారిని దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎద్దేవా చేశారు. పుట్ట పర్తి నియోజకవర్గం లో పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎవరు ఉన్నా నియోజకవర్గంలో తాగునీరు కూడా దొరకదని, కరువు కాటకాలు పుట్టపర్తి నియోజకవర్గం అల్లా డుతుందనీ విమర్శిం చారు. పుట్టపర్తి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో 25వేల ఒక గృహాల మంజూరు చేసి నిరు పేదలకు పూరి గుడిస లేకుండా చేసిన ఘన త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కే దక్కుతుం దన్నారు. నియోజక వర్గంలో ఆరు మండ లాల్లో ఎక్కడ చూసినా రహదారులు, సంక్షేమ పథకాలు, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మార్కే ఇప్పటికే కనపడుతుం దన్నారు. అభివృద్ధి గత ఐదేళ్లలో పరుగులు పెట్టించామ న్నారు. అంతేగాక పుట్టపర్తి నియోజకవ ర్గంలో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలపై ఏనాడు కక్ష సాధింపులకు పాల్ప డలేదని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం పల్లె రఘునాథ్ రెడ్డి పోలీ సులను వాడుకొని ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో అలజ డలు



సృష్టించి సామా న్య , మధ్యతరగతి ప్రజలపై అక్రమ కేసులు బనాయిస్తు న్నారని ఆరోపిం చారు. పోలీసులు కూడా సమన్వయంతో సమ న్యాయం చేయా లని మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పోలీసులకు హితువు పలికారు. హామీలను అమలు చేయాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ .. మోసం గ్యారంటీ నిరసన కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామా లలో ప్రజలకు తీసుకెళ్లి మన ప్రభు త్వం.. చంద్రబాబు ప్రభుత్వం తేడాలపై ప్రజలకు వివరించా లని మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలకు నాయ కులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం బాబు బాబు షూరిటీ .. మోసం గ్యారెంటీ పై ప్లకార్లను మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్లకార్డు లను చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తనకంటి జయప్ప, పొట్టా పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి శివశం కర్ రెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు, శ్రీరా ములు, సర్పంచులు రంగారెడ్డి, మోహన్ రెడ్డి, శంకర, సురేందర్ రెడ్డి, నాయకులు ఉత్తప్ప, హనుమంతు రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సుధాకర్ రాజు, సేవే నాయక్, ఎస్పాల్, గంగులమ్మ, శుభక్తుల, తదితరులు పాల్గొన్నారు.

## దారి కోసం రోడ్డెక్కిన విద్యార్థులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ -పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా శనివారం స్థానిక జూని యర్ కళాశాలలో కి రాకపోకలు సాగించే రహదారిని తొలగించడానికి చేపట్టిన పనులను విద్యార్థులు అడ్డుకొని, తమకు న్యాయం చేయా లంటూ జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, కళాశాల ఏర్పాటు చేసిన నాటి నుండి వినియోగిస్తున్న దారి ని ముదిగుబ్బ -పుట్ట పర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తొలగించడం వలన కళాశాలలోకి రాకపో కలు సాగించడానికి అవకాశం లేకుండా పోయిందని, తద్వారా విద్యార్థులు ఇబ్బం దులకు గురి అవుతు న్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దెబ్బ తినకుండా కళాశాల లోకి రాకపోకలు సాగించడానికి ప్రత్యా మ్నాయ రహదారిని సత్వరమే ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం కళాశాల ఎదుట సుమారు 100 అడుగుల లోతు వరకూ త్రవ్వడంతో విద్యార్థులు ప్రమా దాలకు గురి అయ్యే అవకాశం ఉంద న్నారు. రహదారికి ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని, సత్వరమే కళాశాలలోకి వెళ్లడానికి ప్రత్యా మ్నాయ రహదారి ఏర్పాటు చేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయునికి శ్రావణమాస పూజలు ప్రారంభం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని మునగలవారిపల్లి గరుడ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాసం మొదటి శని వారం సందర్భంగా స్థానిక భక్తులు భక్తిశ్రద్ధలతో ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాస మొదటి శనివారం సందర్భంగా ఆకు పూజ కార్యక్రమం చేసి వివిధ రకాల పుష్పాలతో ఆంజనేయుడిని అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు శ్రావణమాసంలో ఆంజనేయ స్వామి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో తల్లిదండ్రులకు ఆటల పోటీలు



హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం లోని భాష్యం పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులకు పేరెంట్స్ డే నిర్వహించి వారికి ఆటల పోటీలను నిర్వహించారు, ప్రాథమిక విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆటలను చక్కగా ఆడారు, వ్యాపారవేత్తలుగా, ఉద్యోగస్తులుగా, గృహిణులుగా, తమ సమయాన్ని కేటాయించేవారు పాఠశాలలో చిన్నారుల లాగా ఆటల పోటీలను ఆస్వాదించారు విద్యార్థుల తల్లిదండ్రులు, వారు మాట్లాడుతూ తమకు బాల్యం గుర్తుకు వచ్చిందని చిన్నప్పుడు తాము ఆడుకున్న ఆటలు గుర్తుకొచ్చాయన్నారు, వారికి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రియేషన్ గేమ్స్ ను ఆడించారు, పేరెంట్స్ డే సందర్భంగా ఆటలు ఆడించడం వల్ల తమకు మానసిక ఉల్లాసం కలిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్ కుమార్, గంగాధర్, జగదీష్, సల్మా, అనసూయ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ.. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని డబురువారిపల్లిలో శనివారం బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమానికి నిర్వహించగా.. పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఒక్కటంటే ఒక్కటైనా ఇచ్చిన హామీని నెరవేర్చలేని ఈ కూటమి ప్రభుత్వాన్ని ఎండబెట్టడానికి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అందరూ గట్టిగా కృషి చేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, సగం మందికి పైగా రాని తల్లికి వందనం వీటన్నింటిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రెడ్డి, కన్వీనర్ లక్ష్మీ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజు నాయుడు, ఎద్దుల రామసుబ్బారెడ్డి, జగన్మోహన్ చౌదరి, కుర్లి నర్సిరెడ్డి, ఎల్లేశ్వర్, రమేష్ నాయక్, మదన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మధుసూదన్ నాయుడు, రఘు, వెంకట రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**
**జులై 31వరకు మాత్రమే గడువు ఉంది**



**రామగిరి మేజర్ న్యూస్** ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను ఆపద కాలంలో ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇది రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుంచి ఆర్థిక రక్షణ కల్పించే కేంద్ర ప్రభుత్వ కీలక పథకమన్నారు. ఈ పథకం ద్వారా.. తుపాను, కరవు, అకాల వర్షాలు, వరదల వంటి సహజ విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో సాగవుతున్న వరి, మొక్కజొన్న, కందులు, రాగులు, ఆముదం పంటలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పంటలకు కేవలం వంద నుంచి 2వందలు మాత్రమే ప్రీమియం ఉంటుందన్నారు. అయితే మీరు ఏ పంట వేశారన్నది స్థానికంగా వ్యవసాయ అధికారులతో ధృవీకరణ పత్రాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బీమా దరఖాస్తు కోసం రైతులు తమకు దగ్గర్లో ఉన్న బ్యాంకు బ్రాంచ్‌కి వెళ్లి చేయించుకోవచ్చుని.. లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా మీసేవకు వెళ్లి దరఖాస్తు చేయించుకోవచ్చన్నారు.జులై 31వరకు మాత్రమే ఈ పథకం దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. మరో నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని.. రైతులు త్వరగా ప్రీమియం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పంట ధృవీకరణ పత్రాన్ని అందించడంలో వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేయండి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.యం. శేఖర్.**




**శ్రీసత్య సాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా పర్యటనలో భాగంగా నెల 31న వస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి. వి. యన్. మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.యం. శేఖర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయంలో శనివారం సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల అధ్యక్షులు, ప్రముఖ బీజేపీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ మాట్లాడుతూ మా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ తొలిసారిగా జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, ఆయనకు ఘన స్వాగతం పలికేలా బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్,జన సమీకరణ ఇంచార్జ్ సుదర్శన్,ఉత్తమ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు జింకా. రామాంజినేయులు,రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షుడు రాము, ముదిగుబ్బ మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి,ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, మైనార్టీ నాయకులు నబి రసూల్, జమీర్, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, భక్తవత్సల నాయుడు, నాగభూషణ, మల్లికార్జున, గొట్లూరు అనిల్, చంద్రమౌళి, బండ్లపల్లి రాజ, నారప్ప, ఓం ప్రకాష్, చెన్నా ఆదినారాయణ పోరాళ్ల మహాలక్ష్మి, శారదమ్మ, విజయమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యంలో విద్యకు పునాదులు వేయాలి

**- సిడిపిఓ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బాల్యం అమూల్యమైనదనీ ఈ దశలో విద్యకు పునాదులు వేస్తే బాల బాలికలు విద్య లో ఎంతో రాణిస్తారని, సోమందేపల్లి సిడిపిఓ శాంత లక్ష్మి తెలిపారు. గోరంట్ల మండలం కమ్మవారి పల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం ఈ సీ సీ ఈ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ తెదేపా నాయకులు పచ్చ అశోక్ లు ముఖ్య అతిథులుగా హాజరై, బాల బాలికల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రతినెల నిర్వహించే ఈ కార్యక్రమానికి బాల బాలికల తల్లిదండ్రులు హాజరు కావాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అన్ని రకాల డో మైన్స్ సంబంధించిన ఫ్రీ స్కూల్ మెటీరియల్ ను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంత లక్ష్మీ తోపాటు తెదేపా నాయకులు పచ్చ అశోక్ పట్టాభి సూపర్వైజర్ మంజుల, కమ్మవారిపల్లి అంగన్వాడి కార్యకర్త సునీత, బాల, బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు

**-ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు**



**రాప్తాడు మేజర్ న్యూస్** :మండల పరిధిలోని భోగినేపల్లి గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయ పనుల పునరుద్ధరణ కోసం దేవాదాయ శాఖ నుండి రూ. 65 లక్షల 60 వేలు నిధులు మంజూరైన సందర్భంగా భోగినేపల్లి గ్రామ పెద్దలు, సర్పంచ్ ఉజ్జనప్ప ఆధ్వర్యంలో శనివారం నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు , దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు ఈ కార్యక్రమంలో భోగినేపల్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రాప్తాడు మండలంలో సుపరిపాలన తొలి అడుగు నూరు శాతం పూర్తి

**-క్లస్టర్లకు, బూత్ కన్వీనర్లకు ఘనంగా సన్మానం**



**రాప్తాడు మేజర్ న్యూస్** :సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాప్తాడు మండలంలో డోర్ టు డోర్ 100% పూర్తయిన సందర్భంగా తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరం మురళి ఆధ్వర్యంలో శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో క్లస్టర్ ఇన్చార్జిలకు యూనిట్ ఇన్చార్జిలకు బూతు కన్వీనర్లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్లస్టర్ ఇన్చార్జిలో బూతు కన్వీనర్లు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గంలోనే రాప్తాడు మండలం డోర్ టు డోర్ 100% పూర్తి చేయడం సంతోష దగ్గర విషయమని ప్రతి తెదేపా కార్యకర్త నాయకులు వారి గ్రామపంచాయతీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి తొలి అడుగు కార్యక్రమం అన్ని జయప్రదం చేశారని అన్నారు ఇదే ఉత్సాహంతో వైకాపా పార్టీ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నదని దానిని తెదేపా కార్యకర్త తిప్పి కొట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు ,వైస్ చైర్మన్ కిష్ట , గంగలకుంట రమణ సర్పంచ్ సాకే తిరుపాల్ సీనయ్య, నరేష్ , డిష్ వెంకట్ రాముడు , ఉప్పర శ్రీనివాసులు , స్వర్ణక్క ,మరూరో గోపాల్ , కేశవ , ప్రతాప్ , సోమరి నారాయణస్వామి , ముత్యాలప్ప తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాధ్యతగా పనిచేయండి -ఎమ్మెల్యే





**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. శనివారం రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, నసనకోట సమీపంలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగం డిప్యుటేషన్ పై అన్నమయ్య జిల్లా, పీలేరు ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలకు బదిలీకాగా వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల ఎఫ్ ఎ సి ప్రిన్సిపాల్ గా నియమింపబడిన ప్రమీల వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది.. నూతన బాధ్యతలు తీసుకున్న ప్రిన్సిపాల్ ప్రమీలకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పలు సూచనలు చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

**లయన్స్ క్లబ్ కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఆకులేటి రమేష్ బాబు, కార్యదర్శి ఉలవల నాగేంద్ర, కోశాధికారి కొత్తపాలెం వెంకటేష్ కుమార్ తెలిపారు. కంటి వైద్య చికిత్సలు అయిన ఆపరేషన్కు ఎంపికైన వారు మూడు పాస్పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ తో ఫోన్ నెంబర్తో చిరునామా ఇవ్వాలని తెలిపారు. పట్టణంలోని ఎర్రగుంట్ల లయన్స్ కంటి ఆసుపత్రిలోనే ఉచితంగా కంటి ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వబడునని తెలిపారు.

## విద్యార్థులు కంటి పట్ల జాగ్రత్తగా వహించాలి

**- ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బడన్నపల్లి గ్రామం నందు ఎంపీయుపి పాఠశాల యందు విద్యార్థులకు కంటి పరీక్షలు అనే కార్యక్రమంలో భాగంగా సర్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థు లందరికీ కంటి పరీ క్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉరుకుందప్ప మాట్లాడుతూ కంటికి సంబంధించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అలాగే ఏ ఏ ఆహార పదార్థాలు తింటే కంటిచూపు మెరుగవుతుందో అనే విషయాల గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు ఏఎన్ఎం రాజేశ్వరి, ఎంఎల్ హెచ్పి అశ్విని, ఆశా కార్యకర్త అలివేలమ్మ పాల్గొన్నారు.

## పోలేపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని పోలేపల్లి గ్రామం నందు రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అధ్వర్యంలో కర్నూలు అమీలియో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రసాద్ దంపతులు మరియు వారి వైద్య సిబ్బంది చే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది . ఈ శిబిరం నందు గుండె, మూత్ర పిండాలు, కంటి చూపు , అస్తమా, ఆర్థోపెడిక్ మొదలగు జబ్బులకు ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్యం మరియు శస్త్రచికిత్స అవసరం అయిన వారికి ఎన్ టి ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ కొరకు ఉచిత ప్రయాణ సౌకర్యంతో దాదాపు20మందిని కర్నూలు అమీలియో ఆసుపత్రి కి తీసుకు కొని వెళ్లటం జరిగింది. ఈకార్యక్రమంలో, మాజీ సర్పంచ్ లు పి. చంద్రశేఖర్,జి. శ్రీ రాములు, పంచాయతీ యూనిట్ ఇన్ చార్జి, యం.నారాయణ, కమిటీ అధ్యక్షుడు, యస్, ప్రభాకర్, ఎస్ ఎమ్ సి చేర్మన్ ,జి. మల్లిఖార్జున, అక్కంపల్లి చంద్రాయుడు మైనారిటీ అధ్యక్షుడు దాదు నల్లజాల శ్రీనివాస్ నాప కీరణ్ ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ ఉచిత వైద్య శిబిరం నందు దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది.

## సంతృప్తి పాలనకు ప్రజా మద్దతు..

### - వార్డు పర్యటనలో ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఐదేళ్ల వైకాపా రాక్షస పాలనలో ఎన్నో చేదు అనుభవాలతో విసిగివేసారిన ప్రజలు చంద్రబాబు పాలన పట్ల సంతృప్తి వ్యక్తపరుస్తున్నారనీ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత నిస్తున్న కూటమి ప్రభుత్వానికి జై కొడుతున్నారన్నారు. రాయదుర్గం పట్టణం లోని 20,21 వార్డుల్లో శనివారం ఆయన " సుపరిపాలన లో తొలి అడుగు " కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రతి పేదోడి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక చేయూత అందుతోందన్నారు. గత ఎన్నికల్లో తనకు అఖండ మెజారిటీతో విజయాన్ని అందించిన రాయదుర్గం ప్రజలు అదే సంపూర్ణ మద్దతును కూటమి ప్రభుత్వానికి అందిస్తు న్నారన్నారు. పట్టణంలోని వాడవాడలా, గ్రామ గ్రామానా వెంట నడుస్తూ తమ సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వెల్లి విరుస్తోన్న ప్రజా ఉత్సాహమే అందుకు నిలువెత్తు సాక్ష్యమని ఆనందం వ్యక్తపరిచారు. చంద్రబాబు పాలనతోటే రాష్ట్ర భవిష్యత్తు ఆధార పడిందన్నారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అమల్లో పెడుతున్నారని గుర్తు చేశారు. ప్రజలు భవిష్యత్తులో ఇదే విధమైన ఆదరాభిమానాలు అందిస్తూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పైతోట రామంజి,అంజి, శీనా,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, బండి చిన్న, డాక్టర్ చెన్నవీర,పూజారి శివ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి మండలంలో బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం

### - పాల్గొన్నహిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ దీపికమ్మ



లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండలం లోని కొండూరు, కల్లూరు, మానేపల్లి పంచా యతీలలో బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్ర మాన్ని శనివారం హిందూపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దీపికమ్మ నిర్వహిం చారు. ప్రతి గడప గడపకు తిరిగి చంద్ర బాబు ఎన్నికల సమ యంలో ఇచ్చిన సూపర్-6 హామీలను గాలికి వదిలేశారని, అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తు న్నారని ప్రజలకు వివరించారు. చంద్రబా బును నమ్మి ఓటు వేసినందుకు అన్ని వర్గాల నేడు ప్రజలు మోసపోతున్నారని, ఈ విషయాలు అన్నింటిని ప్రజలు అందరూ గమ నించాలన్నారు. రాబో వు రోజులలో ఈ ప్రభు త్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని గొంగటిపల్లి పాఠశాలలో పనిచేస్తూ హిందూపురం మండ లం మేళాపురం ప్రాథమిక పాఠశాలకు బదిలీ కావడం జరిగింది. శనివారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయురాలు షబీన్ తాజ్ ను ఎంఈఓ లు నాగ రాజు, కుళ్లాయప్ప, రిటైర్డ్ హెడ్మాస్టర్ సాదిక్ అలీ ఖాన్, జాఫర్ వలి ఖాన్, ఉపాధ్యాయులు శేషబాల, మంజుల, విద్యార్థుల తల్లిదం డ్రులు, మదన్ మోహన్ గ్రామస్తులు ఘనంగా సన్మానిం చారు. ఉపాధ్యాయురాలు షబీన్ తాజ్ విద్యార్థుల విద్యా ప్రగతికి చేసిన కృషిని, సేవలు కొనియాడడం జరిగింది.

## సబ్సిడీ పథకాలను వినియోగించుకోండి

### - హెచ్ఓ లావణ్య



నల్లచెరువు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన ఉద్యాన శాఖ పథకాల్లో భాగంగా పండ్ల తోటలు, ప్యాక్ కేస్ హౌస్, ఫారం ఫౌండ్, రక్షిత వ్యవ సాయం వంటి పథకాలను రైతన్నలు వినియోగిం చుకోవాలని హెచ్ఓ లావణ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం లో నల్లచెరువు, తనకల్లు, ఓడి చెరువు, అమ డగూరు మండలాల ఉద్యాన శాఖ సహా యకులందరితో సమావేశం నిర్వహించి ప్రభుత్వ రైతులకు కల్పిస్తున్న రాయితీ పథకాల గురించి వివరించి రైతులకు వివరించాలని సూచించారు. రైతులకు అందుబా టులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని రైతు సేవ కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. కార్య క్రమంలో ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి వైకాపా కమిటీ ఏర్పాటు..



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హేమావతి మరియు ఆలదపల్లి గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీల వారీగా కమిటీ ఏర్పాటు కార్యక్రమం మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈర లక్కప్ప జిల్లా యువత విభాగం అధ్యక్షుడు గంగుల సుధీర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హులుకూరు కాంతా రాజు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కష్టపడి ప్రతి వైకాపా నాయకుడికి సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందని ప్రతి ఒక్కరు చిన్న పెద్దలే తేడా లేకుండా పార్టీ కోసం కష్టపడే నాయకున్ని కమిటీ ఎంపిక చేసుకొని రాబోవు రోజుల్లో పంచాయతీ పరిధిలోని అన్ని సంక్షేమ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలోనే నిర్ణయాలు తీసుకుని సువర్ణ అవకాశం మీ అందరికీ కల్పిస్తామని, ఎవరో మండల్ లీడర్ లో తాలూకా లీడర్లు వచ్చి మీపై పెత్తనం చేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండదని అందుకోసమే బలంగా గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీపీ ఈరన్న వైకాపా నందు 22 విభాగాల స్థానాల్లో హేమావతి పంచాయితీ వైకాపా కార్యకర్తలు, లీడర్లకు అవకాశం కల్పించాలని సభనుద్దేశించి విన్నవించారు. అనంతరం హాజరైన అతిథులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్లే కార్డు లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, రంగేగౌడు, ఎంపీటీసీ నారాయణగౌడ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, సర్పంచ్ ఈరన్న, ఎంపీటీసీ కంచప్ప, ఎంపీటీసీ మంజునాథ, మాజీ టెంపుల్ చైర్మన్ గోవిందరాయ, మంజునాథ్, ఏ నారాయణప్ప, దేవరాజు, మొబైల్ రంగనాథ్, ఆలదపల్లి పంచాయతీ కన్వీనర్ రవికుమార్, గగన, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్, వర్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, మహిళలపై లైంగిక దాడులపై అవగాహన




**మడకశిర మేజర్ న్యూస్:** బాలల హక్కులు, బాల్య వివాహాలపై చట్టాల అవగాహన సదస్సును మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి.డి సి పి ఓ,మహేష్,ప్రొటెక్షన్ ఆఫీసర్లు మురళి నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు,వివాహ చట్టాలు పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్,సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ అవగాహనా సదస్సులో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, సిడిపిఓ, నాగమల్లేశ్వరి,ప్రొటెక్షన్ ఆఫీసర్లు మురళి, నాగలక్ష్మిలు. మాట్లాడుతూ..బాలలు ఎదుర్కొ కుంటున్న సమస్యలు ముఖ్యం గా బాల్య వివాహాలు,బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు మరిన్ని సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీ సంబదించిన చట్టాలను అంగన్వాడి వర్కర్లు, మహిళా పోలీస్, ఉపాధ్యాయులకు, తెలియచేప్పటం జరిగిందన్నారు. పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొని వారు ఆదిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల ప్రకారం బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు.హక్కులకు భంగం కలిగి నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో 26 సచివాలయం పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు,మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు,ప్రొటెక్షన్ ఆఫీసర్ ఓఆర్డబ్లు ప్రసన్న మేఘన పాల్గొనటం జరిగింది.

## విద్యార్థినులకు క్షయ వ్యాధిపై అవగాహన

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని గట్లవడ్డనున్న కస్తూరిబా గాంధీలో శనివారం విద్యార్థినులకు క్షయ వ్యాధి పైన అవగాహన కల్పించడు జరిగింది. టి.బి సూపర్వైజర్ శ్రీనివాసులు మాట్లాడు తూ పిల్లలే దేశానికి పట్టుకొమ్మలు విద్యార్థినులు ఏదైనా సాధిస్తారు. అందుకోసమే మీ నుంచి క్షయ వ్యాధి ని దేశం నుండి తరిమి కొట్టాలని మీకు క్షయ వ్యాధి పైన అవగాహన కల్పించి మీరు మీ ఊర్లకు వెళ్ళినప్పుడు మీకు తెలిసిన వారు మీ ఇంటిలో వారు మీ చుట్టుపక్కల వారంద రికీ టీ.బి లక్షణాలు అనగా రెండు వారాల గురించి దగ్గు సాయం త్రం పూట జ్వరము రాత్రిపూట చెమటలు ఆకలి లేకపోవడం అలసట రావడం గొంతు కింద గడ్డలు రావడం ఇలాంటివి మీరు గమనించి వారి ని దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి వారికి గల్ల పరీక్షలు చేయించాలని సూచించారు. వీరికి పరీక్షలన్నీ ఉచితంగా చేస్తూ వ్యాధి నిర్ధారణ అయితే మందులు కూడా ఉచితంగా ఇస్తూ క్షయరోగికి నెలకు రూ.1000 చొప్పున ఆరు నెల లకు 6000 ప్రభుత్వ ము అందజేస్తుం దన్నారు. ఎవరిని గల్ల పరీక్షకు పంపించా లంటే ఇంతకుముందు టీబి మందులు వాడి న వారిని వారి ఇంటి లో వారిని చుట్టు పక్కల వారిని, 60 సంవత్సరాలు పైబడిన వారిని పొగ త్రాగే వారిని, ఆల్క హాల్ అలవాటు ఉన్న వారిని ఇలాంటి వారం దరిని గల్ల పరీక్షకు పంపించాలి. ఒకవేల పరీక్షలో నెగటివ్ వస్తే వారికి ఎక్రే కూడా ఉచితంగా తీస్తారు. ఈ కార్యక్రమంలో ఆరో గ్య కార్యకర్త రోజా టిబిహెచ్ వి పద్మావతి ఆశా కార్యకర్త లక్ష్మీదే వమ్మ, వనజ, ఉపాధ్యాయురాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## కొడిగెనహళ్లిలో కేంద్ర బృందం పర్యటన



కొడిగెనహళ్ళి(పరిగి) మేజర్ న్యూస్: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2025లో భాగంగా కేంద్ర బృంద సభ్యులు శనివారం మండలం లోని కొడిగెనహళ్లి పరిగిలో పర్యటించారు. గ్రామంలోని జడ్పీహైస్కూల్, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీకార్యాలయం ఆయుర్వేదిక్ హాస్పిటల్ చెత్త సేకరణ సంపద కేంద్రం, గ్రామంలో ఉన్న గృహాలు మరుగుదొడ్లు మంచినీటి వసతి, పరిసరాల పరిశుభ్రత, ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, కనీస అవసరాలకు సంబంధించి వసతులపై ప్రజలతో ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో కేంద్రబృంద సభ్యులు రామాంజ నేయులు, జిల్లా ఎస్బీఎమ్ కోఆర్డినేటర్ అనంత ,మేజర్ పంచాయతీ కార్యదర్శి అరుణ డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్ ఆర్డబ్ల్యూఎస్ ప్రత్యూష ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ పరిగి మేజర్ పంచాయతీ కార్యదర్శి సంజప్ప డాక్టర్ స్వరూపరెడ్డి పాల్గొన్నారు.

## బహుజనుల చైతన్య వేదిక మండల నూతన కార్యవర్గం ఎన్నిక

పరిగి మేజర్ న్యూస్:బహుజన చైతన్య వేదిక పరిగి మండల నూతన కమిటీ సభ్యులు బహుజనుల అభివృద్ధికి కృషి చేయాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు శివరామకృష్ణ సూచించారు. మండల కేంద్రంలోని బీరలింగేశ్వర కళ్యాణమండపంలో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది శనివారం బహుజన చైతన్య వేదిక సలహాదారులు రామాంజప్ప ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా సరేష్ ఉపాధ్యక్షులు సురేష్ ప్రధాన కార్యదర్శి నరేష్ గౌరవ సభ్యులు కిష్టప్ప నరసింహమూర్తి గోపాల్ నరసింహమూర్తి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమ ఎంపికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బాబుప్రసాద్ రవికుమార్ నాగార్జున గోళపురం అంజి రామదాసు ఈశ్వరప్ప మైలారి పాల్గొన్నారు.

# శ్రావణమాస మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

## – భక్తులకు అన్నదానం చేసిన ఎమ్మెల్యే – ఆలయ అభివృద్ధికి కృషి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావ ణమాస మహోత్స వాల్లో భాగంగా ప్రత్యేక పూజల్లో కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ పాల్గొ న్నారు. ఆలయ ఈవో మురలీకృష్ణ, అర్చ కులు పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాల తో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. స్వామివారి ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను పూలమాలలు వేసి దృశ్యాలువ కప్పి, తీర్థ, ప్రసాదాలు అందజేసి, స్వామి వారి చిత్ర పటాన్ని బహూకరించి ఘనంగా సన్మానిం చారు. శ్రావణమాస మహోత్సవాలలో భాగంగా ఆలయ పరిసరాలను ఏర్పా ట్లను ఎమ్మెల్యే పరిశీలిం చి భక్తాదులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొని పలువురికి అన్నదానం చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో శ్రావణ మాసంలో పాల్గొనడం ఆనంద దాయకంగా ఉందని, ప్రమాణాలకు ప్రతీకగా ఎంతో నమ్మకంగా ప్రసిద్ధి చెందిన శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి మొక్కు బడులు చెల్లించి స్వామి వారి దర్శనం భాగ్యం పొందుతున్నా రని. స్వామివారి ఆశీస్సు లతో సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు పాడి పశువులతో, సుఖ సంతోషాలతో ప్రజలు సంతోషంగా ఉండా లని ఆకాంక్షిం చామన్నారు. తల్లమర్లవాం డ్లపల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, కిరణ్ నాయుడు, సతీష్ చౌదరి, నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బోలే మోహన, దేవేంద్ర గౌడ్, దేవలం వేణు, డివి నాగార్జున, కౌలేపల్లి మాజీ సర్పంచ్ ఊరాతి చంద్ర, ఆంజనేయులు, గోవిందు, వేణు, కావిడి ప్రవీణ్, భరత్, లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# శ్రీ సత్యసాయి జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గించాం..

## – మహిళలపై నేరాల అదుపునకు పకడ్బందీ చర్యలు..

**పుట్టపర్తి మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గించామని జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు అర్థ సంవత్సర క్రైమ్ రివ్యూ సమావేశం ఎస్పీ రత్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రవాణాధికారి కరుణాసాగర్ రెడ్డి తో పాటు, ఐసిడిఎస్ పిడి గాయత్రి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, వైద్యశాఖ, ఎఫ్ఎస్ఎల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ ఈ ఏడాది ఆరు నెలల వ్యవధిలో జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గించామన్నారు. కేసుల దర్యాప్తులో ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలి అనే అంశాలపై జిల్లాలోని అధికారులకు అవగాహన కల్పించామన్నారు. ఫోక్సో కేసులలో శిక్షలు పడాలంటే అధికారులు సీడీ ఫైల్ ఎలా నిర్వహించాలనే అంశంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత ఆరు నెలల వ్యవధిలో




క్రైమ్ రేట్ 27% తగ్గిందని, అయితే కొన్ని ప్రాంతాలలో క్రైమ్ రేట్ అమాంతంగా పెరిగిందన్నారు. ముఖ్యంగా మహిళలు–బాలికలపై క్రైమ్ పెరిగిందని, జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న చోరీలకు సంబంధించి రికవరీ లో అధికారులు పనిచేయాల్సి ఉందన్నారు. జిల్లాలో హత్యలు–హత్యా ప్రయత్నాలు తగ్గించడానికి చర్యలు చేపట్టేమన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు డివిజన్ కేంద్రాలలో ప్రజా ఫిర్యాదుల ద్వారా అందుతున్న వినతులను పరిష్కరిస్తున్నామని, జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాలలో 3016 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, ప్రతి సబ్ డివిజన్ నుంచి జిల్లా స్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేస్తామన్నారు. కదిరి సబ్ డివిజన్ పరిధిలో క్రైమ్ ఎక్కువగా నమోదు అవుతోందని, మూడు రోజుల లోపు మహిళలు–బాలికల రక్షణకు ప్రొటెక్షన్ సెల్ కదిరిలో ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలోని అధికారులు మహిళా నేరాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా రహదారి ప్రమాదాలు తగ్గాయని, ప్రమాదాల నివారణకు ఇతర శాఖలతో కలిసి పని చేస్తామన్నారు. పాత కేసులపై దర్యాప్తు వేగవంతం చేసి వాటికి ముగింపు పలుకుతామని, ఈ ఏడాది నవంబర్ లో జరిగే శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు సంబంధించి అధిక బందోబస్తు కల్పిస్తామన్నారు. సమావేశంలో పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, పెనుకొండ సబ్ డివిజన్ అధికారులతో పాటు పలువురు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు




# మురడి అంజన్నకు పోటెత్తిన భక్తజనం

## మొదటి శ్రావణమాస శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో మొదటి శ్రావణమాస శనివారం సందర్భంగా అంజన్నకు భక్తులు పోటెత్తారు.. ఈ సందర్భంగా ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు క్యూలైన్లో బారులు తీరి అంజన్నను దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, వెండి కవచలంకరణ,ఆకు పూజ, మహా పుష్పలంకరణ, మహా నివేదన, ప్రత్యేక జలాలతో అభిషేకాలు తదితర విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ దేవాదాయ శాఖ అధికారి కే. నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్య మండల సభ్యుడు పవన్ తెలిపారు.. అనంతరం భక్తులు కు ఎలాంటి అసౌక్యం కలకుండా ఆలయ అధికారి చర్యలు తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, సర్పంచ్ గంగన్న, హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులు, గంగన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దమ్ముంటే పట్టుకోరా షికావత్తు..

నన్ను పట్టుకుంటే వదిలేస్తా అనంతపూర్ – వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు రీల్స్ చేసిన చరణ్, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు

– మళ్లీ పాత పద్ధతినే కొనసాగిస్తూ గంజాయి సేవిస్తూ, విచ్చలవిడిగా ప్రవర్తన, మళ్లీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు, కేజీ గంజాయి స్వాధీనం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజుల క్రితం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు రీల్స్ చేస్తూ పోలీసులకు సవాల్ విసిరిన చరణ్, అతని స్నేహితుడిని నేడు పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు.. వారి వద్ద నుంచి కేజీ గాంజాని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. అనంతపురంలో గంజాయి రోజురోజుకు ఎక్కువవు తుంది చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు విచ్చల విడిగా గాంజాని వినియోగిస్తున్నారు అనంతపురం నగరంలోని రైల్వే స్టేషన్ బస్టాండ్ రామ్ నగర్ రైల్వే గేట్ దగ్గర బుడ్డప్ప నగర్ సమీపంలో టీవీ టవర్ వద్ద గంజాయిని విక్రయిస్తూ అమాయకులను హింసిస్తు న్నారు కొంతమంది యువకులు గడిచిన కొన్ని రోజుల క్రితం అనంతపురం పాతూరులోని రామ




స్వామి గుడి వద్ద చరణ్ అతని స్నేహితులు గంజాయి ని సేవించి స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వారి ల వద్దకు వెళ్లి తలుపులు పగలగొట్టి మరి విచ్చలవిడిగా స్వైర విహారం చేశారు. స్థానికుల ఫిర్యాదుతో వన్టౌన్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు. కొన్ని రోజుల క్రితం, రిమాండ్ నుంచి బయటికి వచ్చిన చరణ్ అతని స్నేహితులు పాత పద్ధతిని వదల్లేదు గంజాయిని సేవిస్తూ ప్రతిరోజు ప్రజలని ఇబ్బంది పెడుతు న్నారు అన్న సమాచారంతో వన్ టౌన్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి కేజీ గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.ప్రతిరోజు, ఈగల్ సెల్ అధికారులు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్నిచోట్ల డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ అక్కడక్కడ మత్తుకు బానిసలు అయిన యువకులు ప్రతిరోజు, గంజాయిని సేవిస్తూ విచ్చలవిడిగా తిరుగుతున్నారు. పూర్తిస్థాయి లో అరికట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నప్పటికీ జులాయి యువకులు మాత్రం గంజాయిని వదిలిపెట్టడం లేదు, యువత తమ భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టేసి అన్యాయం సేవిస్తూ బంగారు భవిష్యత్తును పోగొట్టుకుంటున్నారు.

# రాజకీయాలు, పబ్లిసిటీ కోసం ఈ కార్యక్రమం చేపట్టలేదు

**- మంత్రి సత్య కుమార్, అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తా**
**- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం పై పరిటాల శ్రీరామ్ స్పందన**





శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: రాజకీయాలు చేసేందుకో లేక పబ్లిసిటీ కోసం తాము మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టలేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం రెండవ రోజు శనివారం కూడా కొనసాగింది. ధర్మవరం పట్టణంలోని 17వ వార్డు సంజయ్ నగర్ లోని బండి సత్రం పాఠశాల, 18వ వార్డు గాంధీనగర్ లోని మున్సిపల్ స్కూల్ వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వందలాది మంది వచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్పతో కలిసి పరిటాల శ్రీరామ్ స్వయంగా ప్రజల సమస్యలను ఓపిగ్గా వింటూ.. ప్రతి ఒక్క అర్జీపై స్థానిక నాయకులకు బాధ్యతలప్పగించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తాము తీసుకుంటున్న ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలన్నదే మా లక్ష్యమని.. అయితే కొన్నింటికీ రాష్ట్ర స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వీలైనన్ని ఎక్కువ సమస్యలకు పరిష్కారం చూపిస్తామన్నారు. గతంలో నాయకులు గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేపట్టి ఎంత వరకు ప్రజల సమస్యల్ని పట్టించుకున్నారో అందరికీ తెలుసునన్నారు. ఫేస్ బుక్ లైవ్ లు పెట్టుకుని, లైక్ లు, షేర్ల కోసం ఈ కార్యక్రమం చేపట్టలేదన్నారు. చిత్తశుద్ధితో ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నదే మా ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టిడిపి నాయకులు తలారి బాబు, కత్తుల సునీత, కత్తుల బాబ్జి, కవల నాగరాజు, బొట్టు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పలు సమస్యలపై అంగన్వాడి యూనియన్ (సీఐటీయూ) నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి గంగ, రేష్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే టేక్ హోమ్ రేషన్ (టిహెచ్ఆర్) మరియు. ఇతర సేవల కొరకు ఎస్ఆర్ఎస్ ధృవీకరణ తప్పనిసరి చేసే నిబంధన అమలును వెంటనే ఆపాలి. అంగన్వాడీ రిపోర్టింగ్ విధానం డిజిటలైజేషన్ అమలుకు ముందే అంగన్వాడీ కేంద్రాలన్నింటికీ కంప్యూటర్/ లాప్టాప్ / టాబ్లను అందించాలి. 4జి/5జి కనెక్షన్లతో మంచి నాణ్యమైన మొబైల్ఫోన్లు ఇచ్చేవరకు దీన్ని ప్రక్కన పెట్టాలి. అంగన్వాడీ కేంద్రాలలో ఫ్రీ వైఫై (వైఫై )కనెక్షన్ అందించాలి. లేదా డేటాకు సరిపడా నగదు చెల్లించాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆధార్ ధృవీకరణ, ముఖగుర్తింపు వంటి పేరు లేకుండానే లబ్ధిదారులందరికీ నాణ్యమైన అనుబంధ పోషకాహారాన్ని అందించాలి. అంశాలతో సహా పోషణా ట్రాకర్ యాప్కు సంబంధించిన సమస్యలను చర్చించటానికి అంగన్వాడీ ఫెడరేషన్స్ అన్నింటితో కలిపి మూడు పక్షాలతో కూడిన సమావేశం (త్రిపార్టైట్ మీటింగ్) పెంటనే నిర్వహంచాలి. సుప్రీం కోర్టు ఆదేశాలకనుగుణంగా రెగ్యులరైజేషన్, నెలకు రూ.26000లు కనీస వేతనం, పెన్షన్, సామాజిక భద్రతా సదుపాయాలు, గ్రాట్యూటీ వంటి ఎంతో కాలంగా ఉన్న మా డిమాండ్లను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వస్తోంది. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

**- కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేని ప్రభుత్వాన్ని గద్దె దింపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామము నందు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం కనేకల్ మండల్ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కణేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ%-%మోసం గ్యారంటీ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను వైసీపీ నేతలు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగానికి జరుగుతున్న మోసాలను తెలియజేశారు. వైసీపీ నేతలు, మహిళలకు ఉచిత బస్సు, మహిళలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రతి నెల 15 వందల రూపాయలు ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వాళ్లకు 50 సంవత్సరాలు నిండిన వారికి ప్రతినెల నాలుగు వేల రూపాయలు పింఛన్ ఇవ్వలేదన్నారు. చంద్రబాబు వచ్చాక తమకు రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందలేదన్న రైతులు, జగన్ హయాంలో ఏటా రూ.13,500లు రైతు భరోసా అందించినట్లు నాయకులు తెలియజేశారు. కూటమి వచ్చాక ఒక్క రూపాయి కూడా అన్నదాతలకు ఇవ్వలేదని మండిపడ్డారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం, రైతుల తరఫున వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న పోరాటాలను వివరించిన వైసిపి నాయకులు రైతులకు వైసీపీ అండగా ఉంటుందని హామీ, సూపర్ సిక్స్ హామీలు మాటల్లోనే గానీ చేతల్లో అమలు కాలేదన్న స్థానికులు, చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోయామంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నారి ఉషారాణి, బీసీ సెల్ నాయకులు రచు మరి హళ్లి నాగరాజు, ఆది సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్, ఊడేగోళం వేమన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎంఇఎఫ్ మహాసభ కరపత్రాలు విడుదల చేసిన ఎంఈఓ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ఆవరణలో ఆదివారం కళ్యాణదుర్గంలో జరిగే ఎంఈఎఫ్ జిల్లా మహాసభ కరపత్రాలను మండల విద్యాధికారి డి హరికృష్ణ మరియు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రసాద్ వారి చేతుల మీదుగా జిల్లా ఉపాధ్యక్షులు టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బిక్షాలు, జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బి శంకర్, మరియు జిల్లా అధ్యక్ష్యులు ఎం రమేష్ హాజరు అవుతున్నారని, మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం జాతీయ, రాష్ట్ర, జిల్లా, తాలూకా, మండల కమిటీలు ఏర్పాటు వాటి బలోపేతం, మాదిగ ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు తదితర అంశాలపై చర్చిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె లక్ష్మి పతి, ఉపాధ్యాయులు శంకర్, వి మారెన్న, ఏ రామస్వామి, సి ఆర్ ఎం టి పీటర్, ఎం ఐ ఎస్ చిరంజీవి, రాముడు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఏడు శనివారాల వ్రతం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతములు(మూడవ వారం) ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 40మంది మహిళలచే ఈ వ్రతమును నిర్వహించినట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్ లు వ్రతమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్చకులు వెంకటేశ్వర స్వామి వారిని వివిధ పూలమాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. 40మంది మహిళలు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ముందు పెట్టి సాంప్రదాయ పద్ధతిలో సామూహికంగా ఈ వ్రతములను నిర్వహింపజేశారు. ఇటువంటి వ్రతాలను ఆలయంలో చేపట్టడం పట్ల భక్తాదులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

### ఘనంగా ప్రతిభా

## వికలాంగుల 17వ వార్షిక మహాసభ

**- వివిధ ఆటల పోటీలతో కోలాహలం ..**
**- టింబక్టు కలెక్టివ్ కు ప్రభుత్వం సహకారం కూడా ఉంటుంది - ఏ డి అర్చన**



**రామగిరి మేజర్ న్యూస్:** టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద చేపడుతున్న సహాయ సహకారాలకు ప్రభుత్వం నుంచి కూడా తగిన సహకారం ఉంటుందని ఏడి అర్చన పేర్కొన్నారు. సంస్థ టింబక్టు కలెక్టివ్ సహకారంతో రామగిరి మహిళా శక్తి కార్యాలయం నందు ప్రతిభా వికలాంగుల సొసైటీ 17వ వార్షిక మహాసభ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు రామగిరి చెన్నేకొత్తపల్లి ,రొద్దం, పెనుగొండ, సోమందేపల్లి మండలాల నుంచి 400 మంది వికలాంగుల సభ్యులు హాజరతయారు. ఈ సమావేశానికి టింబక్టు కలెక్టివ్ సహాయ వ్యవస్థాపకులు మేరీ వట్టమట్టం బబ్లు గంగూలీ అలాగే ప్రతిభ సొసైటీ డైరెక్టర్ రమేష్ కుమార్ మరియు వికలాంగు సంక్షేమ శాఖ ఏడి అర్చన ప్రతిభ డైరెక్టర్స్ మరియు ప్రతిభ సొసైటీ అధ్యక్షులు కే నాగరాజు గారు ఉపాధ్యక్షులు అయిన పెద్దక్క మిగతా సిబ్బంది పాల్గొన్నారు. 7 మంది విద్యార్థులకు 82,000 ఫెలోషిప్ మేరీ బబ్లు చేతుల మీదుగా చెక్కు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాటం డాన్స్ పాటలు తో ఈ సమావేశాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో మిగతా ప్రోగ్రాం మేనేజర్ జయశ్రీ కోఆర్డినేట్ గణేష్ సీఈఓ నరసింహులు మరియు సిబ్బంది ప్రతిభ డైరెక్టర్స్ పాల్గొనడం జరిగింది

## ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పంట బీమా పాలసీలు

**మండల వ్యవసాయాధికారి విజయ్ కుమార్**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా వివిధ రకాల పంటలు సాగుచేసిన రైతులందరికీ పంటల బీమా వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న ప్రీమియం చెల్లించే పంటల బీమాలను పొందాలన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం క్రింద అన్ని పంటలకు ఈ నెల31 లోగా బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న రైతులు బ్యాంకుల్లో, లోన్లులేని రైతులు కామన్ సర్వీస్ కేంద్రాల్లో ప్రీమియం చెల్లించాలి. రైతులు ఏపంట వేస్తే అపంటకే ప్రీమియం చెల్లించాలి, అదే పంటకే పంట నమోదు చేసుకోవాలని అదనపు సమాచారం కొరకు మండల వ్యవసాయాధికారి, రైతు సేవాకేంద్రాల సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## రాహుల్ గాంధీకి దేశాన్ని పాలించే అర్హతలు ఉన్నాయి

### - మాజీ మంత్రి రఘువీరారెడ్డి..



మడకశిర మేజర్ న్యూస్:దేశాన్ని పాలించే పూర్తిగా అర్హతలు రాహుల్ గాంధీకి ఉందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి అన్నారు. శనివారం మడకశిర మండల పరిధిలోని నీలకంఠాపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. నిన్నటి రోజు సదస్సు లో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలు అద్భుతం అని అన్నారు.ఈ దేశంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల వారికి సమాన అవకాశం రావాలి అని అన్నారు.గత 70 సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రిజర్వేషన్ తో సహా అన్ని హక్కులు పేదవారి కి ఇచ్చేటువంటి చట్టాలు తీసుకువచ్చారన్నారు.ఈ దేశంలో ఉన్న అన్ని అగ్రవర్గాల్లో ఉన్నటువంటి పేదలు కావచ్చు,ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలు,మైనార్టీలు ఆర్థికంగా రాజకీయంగా అన్ని హంగులతో ఏ విధంగా అందించాలి అనే తపన రాహుల్ గాంధీకి ఉందన్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా జన కుల గణన జరగాలి రాహుల్ గాంధీ అన్నారన్నారు.. ఆలస్యమైన కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది అందువల్ల తెలంగాణలో అద్భుతమైన ప్రశ్నావళితో డేటా తీయడం జరిగిందన్నారు.దానికంటే మెలైన రీతిలో జన కుల గణన చేయాలని డిమాండ్ చేస్తున్నమన్నారు.రాహుల్ గాంధీకి అన్ని విషయాలపై సంపూర్ణమైన అవగాహన ఉంది 140 కోట్ల మందికి సమ్మతి కలిగిన నాయకత్వం ఉంది అనే విషయంలో సందేశం లేదన్నారు.ఈ దేశాన్ని పాలించడానికి పూర్తి అర్హత రాహుల్ గాంధీకే ఉందని అన్నారు.

## సర్వోదయ జూనియర్ కళాశాలలో వైభవంగా వెల్కమ్ పార్టీ



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని శ్రీ సర్వోదయ జూనియర్ కళాశాలలో శనివారం రోజు వెల్కమ్ పార్టీ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ముత్యాలు, మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు,పాపసానిపల్లి,జడ్పీహెచ్ స్కూల్ హెడ్మాస్టర్ రామకృష్ణ రాళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ తెలుగు ఉపాధ్యాయులు రామాంజనేయులు,మడకశిర కన్వీనర్ నాగరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్,మడకశిర జడ్పీ జిహెచ్ స్కూల్ చైర్మన్ లతీఫ్, టిడిపి వాణిజ్య విభాగ అధ్యక్షులు కట్టాకిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కళాశాల యజమాన్యం ఆదినారాయణ చైర్మన్ వీరభద్రప్ప ఏవో దివిత్ ప్రిన్సిపల్ కుమార్ మరియు అధ్యాపకుల ఆధ్వర్యంలో వెల్కమ్ పార్టీని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగినది. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులకు అమూల్యమైన విషయాలు గురించి తెలియజేయడం జరిగినది.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తాం.... జై భీమ్ అసోసియేషన్

కదిరి, మేజర్ న్యూస్ : ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని జై భీమ్ అసోసి యేషన్ నాయకులు పేర్కొన్నారు.శనివారం స్థానిక జై భీమ్ కార్యాలయంలో జై భీమ్ అసోసియేషన్ కదిరి డిపో అధ్యక్షులు ఎన్ గంగరాజు ఆధ్వ ర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జై భీమ్ అసోసియేషన్ పుట్టపర్తి రీజినల్ కమిటీ సభ్యులు ఆర్ జి.నాయక్, కెవి రమణ, గోవిందప్ప రవి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జై భీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు ఎదు ర్కొంటున్న సమస్య లు పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల పుట్టపర్తి డిపోలో కండక్టర్లు డ్రైవర్ల చార్జ్ విష యంలో ఎన్ ఎం యు ఏ అసోసియేషన్ నాయకులు గుర్తింపు లేని సంఘాలు చార్జ్ కౌన్సిలింగ్లో పాల్గొన కూడదని ( జై భీమ్ అసోసియేషన్) యాజమాన్యానికి ఫిర్యాదు చేయడం బాధాకరమన్నారు. ఎన్ ఎం యు ఏ నాయకులు జై భీమ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన కూడదని చెప్పడం బాధాకరమన్నారు. జై భీమ్ అసోసియేషన్ సభ్యుల మనోభా వాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించిన ఎన్ఎంయు ఏ నాయకులపై ఆర్టీసీ యాజమాన్యం శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టపర్తి డిపోజై భీమ్ అసోసియేషన్ కమిటీకి తాము సంఘీ భావం తెలియ జేస్తున్నట్లు వివరించారు. జై భీమ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, జోనల్ నాయకులు ఏ పోరా. టాలకు పిలుపు నిచ్చిన తాముసిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో కదిరి డిపో జై భీమ్ అసోసియేషన్ అధ్య క్షులు ఎన్ గంగరాజు, రమణప్ప, జి.ఎన్. స్వామి, ప్రవీణ్ కుమార్, గంగాద్రి, తిరుపాలప్ప, ఎం గంగాధరప్ప తది తరులు పాల్గొన్నారు.



# మచ్చా దత్తరెడ్డి మెరుపు సెంచరీ

### - మచ్చా దత్త రెడ్డి 60 బంతుల్లో 10 సిక్సర్లు, 11 ఫోర్లతో 127 పరుగులు

### - ఆంధ్ర సీనియర్స్ పోటీలలో డి, ఏ జట్లు గెలుపు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలో జరుగుతున్న సీనియర్ వన్డే ఆంధ్ర ప్రాబ్లమ్స్ క్రికెట్ పోటీల్లో అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ సూపర్ సెంచరీ తో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు ఇప్పటికే రెండు మ్యాచ్లో రాణించిన మచ్చ దత్తారెడ్డి చివరి మ్యాచ్లో కూడా అద్భుత సెంచరీ సాధించారు మచ్చా దత్త రెడ్డి (127) అద్భుత మైన మెరుపు సెంచరీతో తన సత్తా చాటుకున్నాడు కేవలం 60 బంతుల్లో 10 భారీ సిక్సర్లు, 11 ఫోర్లతో 127 పరుగులు సాధించాడు. గ్రౌండ్ నలుమూలల సిక్సర్లు, బౌండరీలు కొడుతూ 51 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. జహీర్ అబ్బాస్, ధ్రువ, తేజ, సందీప్ వంశీ కృష్ణ, రాజు, రేవంత్ రెడ్డి బ్యాటింగ్ లో రాణించగా, బౌలింగ్ లో రాణించిన అంజినేయులు, ఆదిత్య రెడ్డి, సాకేత్ రామ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ వన్డే ప్రాబబుల్స్ మ్యాచ్ లు విజయనగరంలోని డాక్టర్ పివిజి రాజు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏసీఏ అకాడమీ, సర్ విజ్జి మైదానలలో మూడో రౌండ్ ఆంధ్ర సీనియర్ వన్డే ప్రాబబుల్స్ విజ్జి మైదానంలో టీమ్ డి, టీమ్ సి జట్లు తలపడ్డాయి. వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యం కావడంతో అంపైర్లు మ్యాచ్ ను 26 ఓవర్లకు కుదించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచు కున్న టీమ్ డి 260/9 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. మచ్చా దత్త రెడ్డి 60 బంతుల్లో 10 సిక్సర్లు, 11 ఫోర్లతో 127 పరుగులతో జట్టుకు భారీ స్కోరును అందించాడు, కెప్టెన్ కె.ఎస్.ఎన్ రాజు 30 బంతుల్లో 4 సిక్సర్లు, 3 ఫోర్లతో 49 వద్ద వెనుతిరిగాడు. టీమ్ సి బౌలర్లు సాకేత్ రామ్ 3 వికెట్లు, రవికిరణ్ 2 వికెట్లు తీసుకున్నారు. టీమ్ డి బౌలర్లు ఆదిత్య రెడ్డి, అంజినేయులు ధాటికి టీమ్ సి 166/9 పరుగులు మాత్రమే చేయగలిగింది వంశీకృష్ణ (52), సాత్విక్ (36) పరుగులు తీశారు. దీంతో టీమ్ డి 94 పరుగులతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లను ఆంధ్ర సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఆర్వీసిహెచ్ ప్రసాద్, నాగిని కుమార్, వంశీ, ఎలేజర్లు పరిశీలించారు.

## బదిలీ ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే మంజూరు చేయాలి : ఏపీటీఎఫ్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు రాయల వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర కార్యదర్శి జి పాతిరెడ్డి రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు ప్రసంగిస్తూ.. ముందస్తు ఆలోచన లేకుండా ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించి నేటికీ నెల రోజుల పూర్తి కావస్తున్న బదిలీ కాబడిన ఉపాధ్యాయులు జూన్ నెల జీతాలు అందించకపోగా జూలై మాసపు జీతం కూడా క్లెయిమ్ చేసే పరిస్థితి ల్లో ప్రభుత్వం లేకపోవడం దురదృష్టకరమన్నారు. వేలాది మంది ఉపాధ్యాయులు ఇంటి అద్దెలు కట్టలేక నెలసరి ఖర్చులు భరించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని, తక్షణమే బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరికీ తక్షణమే జీతాలు మంజూరు చేయాలని ఉపాధ్యాయులను బోధనాపరమైన పనులకు కాకుండా బోధ నేతర పనులకే నానా పేర్లతో కాలయాపన చేస్తూ టార్గెట్ చేస్తూ విద్యార్థులకు జరగాల్సిన న్యాయాన్ని ప్రభుత్వం అడ్డుకుంటుందని తదుపరి కలిగే నష్టాలకు ఉపాధ్యాయులనే బాధ్యులు చేయాలని ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం బోధ నేతరా పనులనుండి ఉపాధ్యాయుల మినహాయించాలని రిలీవర్ పేరుతో ఆగిపోయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేసి వారి వారి స్థానాలకు పంపే ఏర్పాటు చేయాలని, 12వ పిఆర్సి జూలై 2023 నుండి అమలు కావాల్సి రెండు సంవత్సరాల పూర్తయినప్పటికీ కనీసం 12వ వేతన సంఘం కూడా నియమించకపోవడం ప్రభుత్వానికి తగదని తక్షణమే 12వ పిఆర్సి నియమించి 30 శాతం తగ్గకుండా మధ్యంతర భృతిని మంజూరు చేయాలన్నారు. 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పదవ తరగతి మూల్యాంకనం విధులు, ప్రత్యేక తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సీసీఎల్ మరియు సంపాదిత సెలవు మంజూరు చేయాలని, విద్యా శక్తి కార్యక్రమాన్ని తప్పనిసరి కాకుండా ఐచికంగా ఉత్తర్వులు విడుదల చేయాలని మండల విద్యాశాఖ అధికారుల బదిలీలను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు దేశాయ్ నాగరాజు మోహన్ రెడ్డి భాస్కర్ నరేష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఏఈ లేక.. తీరని రైతుల కష్టాలు



అగళి మేజర్ న్యూస్ : మండలంలో విద్యుత్ ఎ ఇ లేకపోవడం తో మండల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మండలానికి ఎ ఇ ని నియమించాలని సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంతో శనివారం ఎంపీపీ రేణుక కామరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద ఎంతమంది చదువుతుంటే అంతమందికి కూటమి ప్రభుత్వం నిధులు జమ చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తీర్మానం చేసి పంపాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ సూచించారు. ఏవో నాగరాజు మాట్లాడుతూ 2019 నుంచి పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పెండింగ్లో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వగానే నివేదిస్తామన్నారు. ఎ డి రఘు మాట్లాడుతూ 71 మంది రైతులకు ట్రాన్స్ఫార్మర్ లు ఇచ్చామని విద్యుత్ పరంగా ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎ డి రఘు తెలిపారు. మడకశిర నుంచి నీలకంఠపురం మీదుగా రోళ్ల కు 33/11 కేవీ లైన్ ను ప్రారంభించామని తెలిపారు. దీంతో లో ఓల్టేజ్ సమస్య తీరిందన్నారు. ఏపీవో మంజునాథ్ మాట్లాడుతూ 2024-25 లో 3000 మంది కూలీలు పనులు చేస్తున్నారని, 70 గోకులం షెడ్లు మంజూరు అయినట్లు,187 మంది రైతులు 200 ఎకరాల్లో హార్టికల్చర్ కింద మొక్కలు పెంచడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎం ఇ ఓ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ 8 పాఠశాలలను ప్రైమరీ మోడల్ స్కూల్ ను ఎంపిక చేయడం జరిగిందని ప్రతి తరగతి కి ఒక ఉపాధ్యాయులు నియమించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా గ్రామం నుంచి ప్రాథమిక పాఠశాల కు కిలోమీటర్ పైబడి వెళ్లే విద్యార్థులకు నెలకు 600 చొప్పున రవాణా చార్జులు ఇస్తారన్నారు. ప్రజలకు అనుకూలంగా ఆర్టీ సి బస్ సౌకర్యం కల్పించాలని గతంలో దొక్కలపల్లి మీదుగా వెళ్తున్న బస్ ను కొనసాగించాలని జడ్పీటీసీ ఉమేష్ సర్పంచ్ ముద్దరాజు ఆర్టీసి అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, జడ్పీటీసీ ఉమేష్ ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ సుబ్బారావు సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్ప కెంచయాదవ్, ఎ డి రఘు, అగళి లైన్ మ్యాన్ నరసింహమూర్తి ఎం ఇ ఓ చంద్రశేఖర్ నాయుడు,ఎ పి ఓ మంజునాథ్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఇ విజయకుమార్,హౌసింగ్ ఎ ఇ కిశోర్,ఎ ఓ నాగరాజు, ఎ పి ఎం సురేష్, సూపర్ వైజర్ లీలావతి,వార్డెన్ సికిందర్ బాషా సర్పంచ్ లు ముద్దరాజు, రామక్రిష్ణప్ప,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని జె కె పల్లి ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త దండు ప్రతాప్ అనారోగ్యంతో బాధపడుతూ శుక్ర వారం మృతి చెందా రు. మృతునికి భార్యతో పాటు పదవ, తరగతి ఏడవ తరగతి చదువుతున్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసు కున్న కందుకూరుపల్లి కి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కందుకూరి కృష్ణమూర్తి పరామర్శించి, మృతు డి కుమార్తెల చదువు కోస మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి ఫోను ద్వారా చేరవే సినట్లు తెలిపారు. మాజీ మంత్రి పల్లె ఇద్దరు కుమార్తెల ఉన్నతమైన చదు వులు చదివిస్తానని భరోసా ఇచ్చినట్లు టిడిపి నాయకులు తెలిపారు. అలాగే మృతుడి భార్యకు సైతం జోనోపాధికి కృషి చేస్తానని మాజీ మంత్రి హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. కుటుంబానికి అండగా నిలుస్తామని మాజీ మంత్రి ఇవ్వడం పై నారాయణ, అంజ నప్ప, అంజినప్ప, రమణప్ప,లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గిరిజనుల భూముల జోలికి వస్తే ఖబర్దార్



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజక వర్గం ముదిగుబ్బ మండలం అడవి బ్రాహ్మణపల్లి తండా లో ఉన్న అమాయక గిరిజనుల భూములను దౌర్జన్యంగా లాక్కొని, అధికారం అడ్డుపె ట్టుకొని నకిలీ పాసు పుస్తకాలు సృష్టించుకుని ఈ భూమి మొత్తం మా ముత్తాతల నుండి మా ఆధీనంలో ఉందని చెబుతూ పేద గిరిజ నులను మభ్యపె డుతూ వారిని భయభ్రాంతులకు గురి చేసి బెదిరించే పద్ధతిలో ఎంపీపీ గుడ్డు మరి ఆదినా రాయణ యాదవ్ కు తగదని గిరిజనుల భూములు జోలికి వస్తే ఖబర్దార్ అంటూ గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ హెచ్చరిం చారు. ప్రస్తుతం ఎటువైపు చూసిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూము లను కబ్జా చేస్తున్నా సంబంధిత రెవిన్యూ అధికారులు పట్టిం చుకోలేదు. సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ కి గతంలో అనేకసార్లు ఆధారాలతో సహా చూపించిన కూడా ప్రయోజనం లేకుండా పోయింది. గుడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ అవినీతి అక్ర మాలపై సిబిఐతో విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున అడవి బ్రాహ్మణపల్లి తండా వాసులను కలుపుకొని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

### ఎస్సీ,ఎస్టీలపై దౌర్జన్యాలకు నిరసనగా

## 31న అంబేద్కర్ విగ్రహం వద్ద మహాధర్నాకు తరలిరండి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో, ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఎస్సీ,ఎస్టీలపై దాడులు, కులవివక్ష, మహిళలపై ఆత్యాచారాలు, హత్యలు, వేధింపులకు నిరసిస్తూ ఈనెల 31న అనంతపురము జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న మహాధర్నాకు ఉమ్మడి జిల్లాలోని దళిత, గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని అప్పా కమిటి సత్యసాయి జిల్లా అధ్యక్షులు బంగి ఒబుళపతి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గ్రామాలల్లో ఎస్సీ,ఎస్టీలపై దాడులు జరిగితే న్యాయం కోసం బాధితులు పోలీసు స్టేషన్లకు వెళ్లితే పోలీసులు అగ్రవర్ణాల పలుకుబడి, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఎస్సీ,ఎస్టీలపై కౌంటర్ కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి పటిష్టంగా అమలు చేయాలని మహాధర్నా చేపడుతున్నట్లు బంగి ఒబుళపతి తెలిపారు.

## 31న అనంతలో మాలల ఐక్యత ర్యాలీని జయప్రదం చేయండి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలోని మాల ల ఐక్యత కోసం ఈనెల 31న జిల్లా కేంద్రంలో మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాలల ఆత్మీయ సమ్మేళన, ఐక్యత ర్యాలీని జయప్రదం చేయాలని ఆ సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి రామమూర్తి పిలుపునిచ్చారు. శనివారం నగరంలో మాలల ఐక్యత ర్యాలీ కరపత్రాలను మాలమహానాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురము జిల్లాలో 2 లక్షలకు పైగా మాలల జనాభా ఉన్నప్పటికి, కొందరు రాజకీయ నాయకులు జిల్లాలో మాలలు లేరని కుహన రాజకీయ నాయకులు, అధికారులకు కనువిప్పు కలిగే విధంగా ఐక్యత ర్యాలీకి తరలిరావాలన్నారు. ఈ ర్యాలీ ద్వారా మాలల హక్కులు, సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కారించాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి మాల కళాకారులైన ఉరుములు, కొమ్ము వారికి రూ.10 వేలు మంజూరు చేయాలని, జిల్లాలో మాలలకు ప్రత్యేక కాలనీలు ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో మాల కమ్యూనిటి హాలు నిర్మించాలని, మాలలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అట్రాసిటి చట్టాన్ని నీరుగారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కెవి చలపతి, యాడికి సురేష్, ఉపాధ్యక్షులు జొళ్ల ఒబుళరాజు, నాయకులు బిల్లా అజయ్‌కుమార్, యాడికి బాలముణెయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగంలో ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

**అనంతపురము రూలర్ మేజర్ న్యూస్ :** ప్రైవేట్ రంగంలో ఎస్సీ,ఎస్టీ,బీసి రిజర్వేషన్లను కల్పించే బిల్లును ప్రవేశపెట్టాలని ఇల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో దేశంలోని 60 కోట్ల ప్రజలు నేటికి రోజుకు రెండు పూటలా భోజనం లేనివారున్నారని ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను చూస్తే ప్రైవేట్ రంగంలో కచ్చితంగా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు అవసరముందుని తెలుస్తోందన్నారు. ఈ పాలసీ 2007 నుంచి ఉత్తరప్రదేశ్లోని మాయావతి ప్రభుత్వం అమలు చేసిందని, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ పాలసీలో కల్పనాత్‌రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2019లో రిజర్వేషన్లు తీసుకొచ్చారని, రెండు సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదిత్యనాథ్ యోగి ఆధ్వర్యంలోని కూడా రిజర్వేషన్ పాలసీని క్యాబినెట్ ద్వారా పాస్ చేసిందని గుర్తు చేశారు. గత సంవత్సరం కేంద్ర న్యాయ సామాజిక న్యాయశాఖ మంత్రి శ్రీరామదాసుఅతవాలే కూడా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని కోరిన సందర్భాలున్నాయన్నారు. ప్రస్తుత



ప్రైవేటీకరణ కాలంలో క్లాస్ ఫోర్ ఉద్యోగాలు ఔట్సోర్సింగ్ ద్వారా కల్పించడం వల్ల ఎస్సీ,ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు దూరమయ్యాయని, కనీసం నాలుగో తరగతి ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. దేశంలో ప్రస్తుతం దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతూ ఏకాభిప్రాయం కూడా సాధ్యమవుతున్న సందర్భంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం కేంద్ర కమిటీ కోశాధికారి సోమశేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సురక్ష వెహికల్ ద్వారా నేరాలపై అవగాహన

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాలతో వివిధ పాఠశాలలు, కళాశాలలు... రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండు, మార్కెట్ ప్రాంతాలలో చైతన్యం ఎస్పీ .జగదీష్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా... గుంతకల్లు పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు... రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండు, మార్కెట్ ప్రాంతాలలో అవగాహన చేపట్టారు. గుంతకల్లు ఒన్ టౌన్ , టూటౌన్ , కసాపురం పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల/కళాశాలల విద్యార్థులు నేరాల బారిన పడకుండా పోలీసులు అవగాహన చేశారు. "సురక్ష" ఎల్ ఈ డి, డిస్ప్లే బొలేరో వాహనాన్ని స్థానిక వాగ్దేవి పాఠశాల, కళాశాలకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఏపీకే, ఫైల్ ఫ్రాడ్,



స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) . గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.

### సమ్మె విరమించండి..

## సమస్య పరిష్కరిస్తాం

### - కరణం ప్రభాకర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : జీతాల బకాయిల కోసం సమ్మెబాట పట్టి న కార్మికులకు తగు న్యాయం జరిగేలా, జీతాల బకాయి చెల్లిం చేలా చర్యలు తీసు కుంటామని, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా సమ్మె విరమించాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ చౌదరి కార్మికులతో చర్చించి, సమ్మె విరమింప చేశారు. గ్రామీణ మంచినీటి సరఫరా విభాగంలో పనిచేసే కార్మికులకు గత పది నెలలుగా జీతాలు అందకపోవడంతో, నెల రోజులుగా వారు సమ్మె చేపట్టడం జరి గింది. తద్వారా సుమారు 30 గ్రామాల ప్రజలకు త్రాగునీటి సరఫరా ఆగిపోవడం తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ధర్మవరం నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి బాధితులు తీసుకు వెళ్లడం జరి గింది. దీనికి స్పందిం చిన పరిటాల శ్రీరామ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభాకర్ కు సూచిం చడంతో శనివారం ఆయన కార్మికులతో చర్చించి వారికి రావా ల్సిన వేతన బకాయి లు, కనీస సౌకర్యాలు అందించడానికి కృషి చేస్తామని, ప్రజల ఇబ్బందులను గుర్తించి సమ్మె విరమించాలని వారితో చర్చించడం జరిగింది. దీనికి స్పందించిన కార్మికులు సమ్మెను నిర్వహిం చారు. ఈ కోట్ల బాబి, సునీల్, చంద్రబాబు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.



### టీడీపీ కార్యకర్త ప్రసాద్ మృతి..

#### - మాజీ మంత్రి పల్లె ఘన నివాళి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని దిగు వపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త జెరిపిటి ప్రసాద్ నిన్నటి రోజున ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి పల్లె రఘునా థరెడ్డి అన్నారు. ఉదయం మృతుడి స్వగ్రామానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రసాద్ లేని లోటు ఆ కుటుం బానికి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని, ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందిం చి, అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి వెంట పలువురు టిడిపి నాయకులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

## ఇంజనీరింగ్ కార్మికులను స్థానచలనం చేయడం తగదు

#### - ఏపీ ఎండబ్ల్యుఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ సమస్యలపై సమ్మె చేసి, రాష్ట్ర ప్రభుత్వం సానుకూ లంగా స్పందించడంతో యధావిధిగా విధుల్లోకి చేరిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులపై ఫిట్టర్స్ కక్షబూని, ఇష్టానుసారంగా స్థానచలనం చేయడం తగదని ఏపీ ఎండబ్ల్యుఈఎఫ్ ( మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం ఆక్షేపించారు. ఇంజనీరింగ్ సెక్షన్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పని విభజనపై మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి తో మాట్లాడడానికి శనివారం ఆయన రాయదుర్గం వచ్చారు. కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో చరవాణిలో సంప్రదించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ నాయకుడు బంగి శివ , పారిశుద్య ఇంజనీరింగ్ కార్మికులు తిప్పేస్వామి, మల్లేష్ తిప్పేరుద్ర, నరసింహులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఈపిఎఫ్ సొమ్మును జమచేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్ కు కాంట్రాక్టర్లు ఈపిఎఫ్,ఈఎస్ఐ సరిగా జమచేయడం లేదని విద్యుత్ ఎస్సీ కార్యాలయంలో కార్యాలయంలో అకౌంట్స్ ఆఫీసర్ కి శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ మీటర్ రీడర్స్ కి నవంబర్ నెలకి సంబంధించిన ఈపీఎఫ్ కట్టాల్సిన దానికంటే తక్కువగా కట్టారన్నారు. ఏప్రిల్ నెలలో పూర్తిగా జమచేయలేదన్నారు. ఏప్రిల్, మే నెలకు సంబంధించి ఈఎస్ఐ కట్ట లేదని కార్మికులకు డిస్పెన్సరీ లో డాక్టర్లు చూడడం లేదన్నారు. కార్మికులు హక్కుగా భావించే ఈపిఎఫ్,ఈఎస్ఐ కట్టకపోతే రక్షణ లేకుండా పోయిందన్నారు. రీడర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 28న ఏడి కార్యాలయం వద్ద, 29 నడిఈ కార్యాలయాల వద్ద, 30 న ఎస్ఈ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఎస్పీడీసీఎల్ మీటర్ రీడర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్,జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం,జిల్లా కోశాధికారి బీసీ దస్తగిరి ,రాము, నరేష్, రంగస్వామి, పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థలకు కేటాయించొద్దు

**-ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజధాని విజయవాడ నడిబొడ్డున ఉన్న అత్యంత విలువైన ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థలకు కెటాయించడాన్ని నిరసిస్తూ ఆర్టీసీ ఎన్ఎంయూఏ డిపో కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలతో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి హెచ్ టీ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక డిపో ముందు ఉదయం 5 గంటల మొదటి డ్యూటీ నుండి ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలిపి, ఎర్రబ్యాడ్జీలతోనే విధులకు హాజరైనట్లు తెలిపారు. విజయవాడ గవర్నర్ పేట డిపో2, విజయవాడ పాతబస్టాండ్ స్థలాలను బహుళ జాతి సంస్థలకు షాపింగ్ మాల్స్ ఏర్పాటుకు స్థలాలు ఇచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రీజనల్ నాయకులు దామోదర్, సిద్దేశులు మరియు డిపో కార్యదర్శి తిప్పేస్వామి, గ్యారేజ్ అధ్యక్ష , కార్యదర్శులు దూద్ పీరా, సతీష్ కుమార్, ప్రచార కార్యదర్శి నఫీస్, సిసిఎస్ డెలిగేటి నాగరాజు, తిమ్మరాజు, ప్రసాద్ బాబు, ఎస్ఎంకే నాయక్, రామాంజనేయులు, రాఘవ, చిన్న మల్లప్ప, వన్నూరప్ప, ఇబ్రహీం, చిట్టెమ్మ, పార్వతి బాయ్, జి ఎల్ రామాంజి, కరిబసప్ప ,శర్మాస్, మస్తాన్, వన్నూరు స్వామి, విజయ్, హెచ్ఎం రావు, సత్తార్ ఖాన్, లక్ష్మీనారాయణ, షేక్షావలి, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు



**హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్:** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హిందూపురం సప్తగిరి డిగ్రీ కళాశాల నందు సమావేశం ఏర్పాటు చేసి 21 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులుగా హేమంత్, గౌరీ శంకర్ లను ఉపాధ్యక్షులుగా అభిలాష, మనోజ్, పవన్, అబ్దుల్, సహాయ కార్యదర్శిగా విజయ్, కార్తీక్, ప్రశాంత్, తేజ, తౌసిఫ్, హర్షద్, వంశీ, లను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారినికై రాబోయే రోజుల్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మండల

## వ్యాప్తంగా దొంగల రాజ్యం నడుస్తున్నదా?

**- అయితే ముసుగు**

**దొంగలు ఎవరు?**



పరిగి మేజర్ న్యూస్:ముసుగు దొంగల ముఠా తాళాలు వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేస్తున్నారు. ఇటీవలి మండలంలో ముఖానికి గుడ్డలు కట్టుకొని రాత్రి సమయాల్లో దోచుకొని పోతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే పరిగి మండలం హొన్నంపల్లి గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి తిరుపతి వెళ్ళరు ఇంటికి తాళాలు వేయడంతో ఇదే అదునుగా చేసుకొని ముసుగు దొంగలు శుక్రవారం రాత్రి ఇంటిలోకి చొరబడి బీరువాను బద్దలు కొట్టి 40000రూపాయలు దోచుకెళ్ళినట్టు పరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి పెద్దన్న విరాళం..



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోనికలగళ్ల గ్రామంలో దళిత ప్రజలు యువకులు అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేస్తున్నందున నిర్మాణం కొరకు తన వంతు విరాళంగ 5000 రూపాయలను వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్న కార్యనిర్వాహకులకు శనివారం నగదును అందజేశారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ దళిత యువకులు దళిత ప్రజలు అంబేద్కర్ గారి జీవిత చరిత్ర గురించి రాజ్యాంగము గురించి తెలుసుకోవలని అంబేద్కర్ గారి విగ్రహాలు పెట్టడం వారిలో చైతన్యానికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. కలగళ్ల దళిత యువకులను ఆదర్శంగా తీసుకొని. ప్రతి గ్రామంలోనూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయుట కొరకు యువకులు, ప్రభుత్వ అధికారులు దళిత సోదరీ సోదరీమణులు. అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయుట కొరకు ముందుకు రావాలని ఆయన దళిత నాయకులకు సూచించారు. మును ముందు కూడ ఇలాగే ఐకమత్యంతో ముందుకు పోవాలని భవిష్యత్తులో ప్రతి ఒక్క దళిత పిల్లలు చదువుకొని ముందుకెళ్లాలని,అంబేద్కర్ గారి రచించిన రాజ్యాంగం గురించి ఆయన ఏ విధంగ కష్టపడ్డాడు,ఆయన ఏ విధమైనటువంటి ఇబ్బందులు కష్టనష్టాలు అవమానాలకు ఎన్నో ఇబ్బందులు పడ్డాడు, వీటన్నిటినీ కూడ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అంబేద్కర్ గారిని స్ఫూర్తిగ తీసుకొని ముందుకెళ్లాలని దళిత ప్రజలకు దళిత యువకులకు విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలగళ్ల అంబేద్కర్ విగ్రహం కార్యనిర్వాహకులు మాట్లాడుతూ. ఆర్థికముగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించుటకు ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి మహిళలు యువకులు కాలనీ ప్రజలు, అందరూ కష్టపడి సమాధానంతో, నిర్మిస్తున్నామని. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి విగ్రహాన్ని నిర్మించుటకు వారికి తోచిన విరాళములు అందజేయవలనని వారు దాతులను వేడుకున్నారు. ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి కావలసిన సామాగ్రి కావాల్సిన వస్తువులకు దాతలు ముందుకు రావడం జరుగుతుందని. దాదాపు అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పూర్తి అయ్యేసరికి పది లక్షల రూపాయలుగా ఖర్చువుతుందని కార్య నిర్వాహకులు అంచనా తెలియజేశారు. ఈకార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్నతో పాటు కలగళ్ల పెన్న ఓబులేసు, కలగల ఆంజనేయులు, నరసింహులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ముద్దలాపురం ఆదినారాయణ, విహెచ్పిఎస్ కలగళ్ల ముత్యాలు , కొత్త మాదిగ వన్నూరప్ప, సిద్ధప్ప,జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కేంద్ర అధ్యయన బృందం

**- సమస్యలను తెలుసుకున్న అధికారుల బృందం**



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హలుకూరు గ్రామపంచాయతీ గ్రామ సచివాలయ భవనంలో శనివారం కేంద్ర అధ్యయన బృందం అధికారి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం స్థానిక సర్పంచ్ హనుమక్క శివలింగప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు సత్యసాయి జిల్లా డిడబ్ల్యూఎంఏ పిడి విజయ ప్రసాద్, డి ఆర్ డి ఏ జిల్లా ఏపీఎం రాజశేఖర్, ఏపీడి శివానంద్ నాయక్, ఎంపీడీవో రామారావు, వెలుగు ఎ సి నాగరాజు, ఏపీ ఓ శివన్న, హౌసింగ్ ఏఈ త్రిశూల్, ఏపీఎం ముత్యాలప్ప, సీసీ లు నాగరాజు, భాస్కర్, వీరేష్, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర అధ్యయన బృందం అధికారి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం, పింఛన్ల పంపిణీ, మహిళా సంఘాల పనితీరు గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పథకాల పురోగతిని పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువుల ప్రభుత్వం అందించే పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.నాగరత్నమ్మ మహిళా కూలి మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా తమ పిల్లలను చదివిస్తున్నానని, తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని అయితే చేసిన పనులకు కూలీ డబ్బులు సక్రమంగా వచ్చే విధంగా చూడాలని ఆమె కోరారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాల లబ్ధిదారులతోపాటు మహిళా సంఘాల సభ్యులతో కూడా ప్రత్యేక సమావేశమైనారు. మహిళా సంఘాల పనితీరు ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ ఇతర కార్యక్రమాలపై వెలుగు అధికారులతో పాటు మహిళా సంఘాల సభ్యులతో చర్చించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ పర్యవేక్షణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద నిర్మించిన ఇండ్లను మరియు గ్రామ సడక్ యోజన కింద ఏర్పాటు చేసిన సిసి రోడ్లను అల్కూరు, ఊదుగురు గ్రామాల్లో పరిశీలించారు. సిసి రోడ్లు వేసి ఏడాది గడిచిన కూడా బిల్లులు అందించడంలో ప్రభుత్వాలు తక్షణం బిల్లులు మంజూరు చేయాలని గుత్తేదారులు కోరుతున్నారు. అదేవిధంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు హనుమంతరాయ, సుకుర్, ఈరన్న, పీల్డ్ అసిస్టెంట్ రవి, చంద్రశేఖర్, ముద్దరాజు, చంద్రప్ప, గిరీష్, ఓంకార్, మంజునాథ్, వెంకటేశ్, ఎర్రగుంటప్ప, తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం విద్యాసంస్థల్లో ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం జీసస్ నగర్ భాష్యం విద్యాసంస్థల్లో పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి సీఈవో అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి తన జీవితంలో తల్లిదండ్రుల యొక్క పాత్ర ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరిస్తూ వారి ప్రసంగాన్ని సాగించారు. ఈరోజుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు చరవాణి ఇచ్చి ఆడుకోమని చెబుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు రోజు కొంత సమయాన్ని కేటాయించాలని విద్యార్థులకు నైతిక విలువలు ప్రతి ఒక్క తల్లి తండ్రి నేర్పించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు మొదటి గురువు తల్లి అని రెండవ గురువు తండ్రి అని తర్వాత విద్య నేర్పిన ఉపాధ్యాయుడు అని కనుక ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవించాలని వారి కష్టాలను తెలుసుకొని బాగా చదువుకోవాలని తల్లిదండ్రులు కలలను నెరవేర్చాలని సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని కోరారు. స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించి తల్లిదండ్రులకు బహుమతులు కూడా అందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లిదండ్రులకు పేరెంట్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారని చెప్పారు. కార్యక్రమంలోభాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్, సీఈఓ అనిల్ కుమార్, అనంతపురం జిల్లా జెడ్ .ఇ .ఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ ,హెచ్ ఎం షకీలా బేగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి

### - నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబెర్ విజయ భారతి సాయని

శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కదిరి రూరల్ పరిధిలోని పట్నం గ్రామ పంచాయతీ లో ఉన్న శ్రీ రంగనాయక స్వామి చెరువు ను గ్రామ పంచాయతీ కి అప్పు చెప్పాలని, తద్వారా గ్రామంలో శాంతియుత వాతా వరణం నెలకొలపాలని అధికారులకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్‌ఎచ్ ఆర్‌సి) మెంబెర్ విజయభారతి సాయని ఆదేశించడం జరిగింది. శనివారం కదిరి రూరల్ పరిధిలోని పట్నం గ్రామ పంచాయతీలో ఉన్న శ్రీ రంగనాయక స్వామి చెరువును గతంలో మేడిశెట్టి చంద్రశేఖర్ అనే రైతు తమ రైతులకు జరుగు తున్న అన్యాయం, అధికారుల నిర్లక్ష్యం గురించి (ఎన్‌హెచ్ ఆర్‌సి )కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదు నేపథ్యంగా ఈ చెరువును పరిశీలించేందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబెర్ విజయభారతి సాయని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్డిఓ, ఎమ్మార్వో, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్, మత్స్య శాఖ, పోలీస్ శాఖ అధికా రుల తో సమస్యపై సుదీర్ఘంగా చర్చించి, వారికి ఈ సమస్యను అతి త్వరలో పరిష్క రించాలని, ఈ చెరువును గ్రామ పంచాయతీ కి అప్పు చెప్పాలని తద్వారా గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని అధికారులకు ఆమె ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో ఎస్ ఎస్ వి శర్మ, తహశీల్దార్ మురళీకృష్ణ, ఎంపిడిఓ పోలప్ప, ఎ.ఇ.ఇరిగేషన్, ఎ.డి.ఫిషరీష్ పాల్గొన్నారు.

## బాబు షూరిటి... మోసం గ్యారెంటీ కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని బిల్లురువాండ్లపల్లి లో శనివారం మండల కన్వీనర్ అశోక వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బాబు షూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం హామీలు, సూపర్ సిక్స్ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, సర్పంచ్ నాగేంద్ర, స్థానిక నాయకులు రవీంద్రారెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, చంద్ర మోహన్, షామీర్ భాష, సుభహాన్, లోకేశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సాంబశివ రెడ్డి, లక్ష్మి రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, అంజి, రెడ్డప్ప రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నర్సిరెడ్డి, నరసింహారెడ్డి, రామప్ప, శ్రీనివాస్ నాయక్, వెంకటరమణ, సానే రమణ, సీనియర్ నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, బాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, నిజాం, ప్రకాష్, నరేంద్ర, మోహన్, సూర్య నారాయణ, రెడ్డి పీరా, తాహిర్, అబ్దుల్ రసూల్, బాబ్జాన్, శంకర్, బాలకృష్ణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి...



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కొక్కంటి ఎస్సీ కాలనీకి చెందిన గొర్రెల కాపరి పెద్ద వెంకటరమణ చెందిన 18 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా బాధిత యజమాని పెద్ద వెంకటరమణ మాట్లాడుతూ అప్పు చేసి 20 గొర్రెలు పెంచు తూ కుటుంబాన్ని పోషించే వాడేనని శుక్రవారం రాత్రి సమీప గొర్రెలదొడ్డి లో వదిలి వెళ్లానని తెల్లవారి చూశాక 18 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. దాదాపు గా వాటి విలువ రూ.2 లక్షల నష్టపోయినట్లు కన్నీటి పర్యంతమయ్యారు. జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో అప్పులు ఎలా తీర్చాలి కుటుంబాన్ని ఎలా పోషించాలని ఆవేదన వ్యక్తం చెందారు. నా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## నేరాల నియంత్రణకే ఫ్యాక్షన్ గ్రామాల్లో కార్డెన్ సెర్చ్



తాడిపత్రి, మేజర్ న్యూస్: మండలంలోని వీరాపురం గ్రామంలో రూరల్ పోలీసులు శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కార్డెన్‌సెర్చ్‌లో భాగంగా రూరల్ ఎస్సై ధరణి బాబు, కాటమయ్య , సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి క్రిమినల్ కేసులలో ప్రమేయం ఉండకూడదని ఇరువర్గాలను హెచ్చరించారు. నేరాల నియంత్రణ లో భాగంగా ఫ్యాక్షన్ గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ తెలిపారు.

# ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని బండ్లపల్లి ప్రాథమిక సహకార సొసైటీ నూతన అధ్యక్షుడు,డైరెక్టర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం నిర్వహించగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సుందర రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా అధ్యక్షుడు శంకరప్ప ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా త్వరలోనే రైతుల ఖాతాలలో 7000 జమా వచ్చేస్తారని, మిగిలిన మొత్తాన్ని విడతలవారీగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజలు పల్లె కుటుంబానికి ఇచ్చిన గౌరవం మరెవ్వరికీ ఇవ్వలేదని.. వారికి ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనిది కొనియాడారు. తన తుది శ్వాస ఉన్నంతవరకు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పల్లె సుందర రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం అన్నదాత సుఖీభవ పథకం కింద 20వేలు జమ చేస్తున్నట్లు వివరించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు రూ. 26 కోట్లతో 600 సిసి రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతోత్సవం రాష్ట్ర పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కోరగా ఆ మేరకు రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం గుర్తించినట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు కి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, సాలక్క గారి శ్రీనివాసులు, సామకోటి ఆదినారాయణ, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ మూల శివ ప్రసాద్, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు కిష్టప్ప , కేశప్ప, రమేష్, సురేష్, సుధాకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### - జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద బిజెపి నాయకుల కొవ్వొత్తులతో నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ రక్షణ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు జిల్లా బిజెపి ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు స్థానిక టవర్ క్లాక్ నుండి సప్తగిరి సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద కార్గిల్ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు,బిజెపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కంబంపల్లి చిరంజీవి రెడ్డి ,కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999, మే 3న భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో దేశ సైనికులు అంతటి చలిలో, మంచు పర్వతాల్లో విరోచితంగా పోరాటం చేశారన్నారు.దాదాపు 60 రోజులపాటు జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారని, భారత ఆర్మీ సైనికులు 527 మంది అమరులయ్యారని తెలిపారు. దేశ సైనికుల వీరోచిత పోరాటం వల్ల చివరికి జూలై 26న భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి, భారతదేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించిందన్నారు. ఈ విజయానికి గుర్తుగానే ప్రతిఏటా దేశవ్యాప్తంగా జూలై 26 కార్గిల్ విజయ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్యా ,దేవి రెడ్డి లక్ష్మీదేవి,లలిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్,మండల అధ్యక్షులు లక్ష్మణ్,దామోదర్, రాజేష్,పవన్ దర్శన, ప్రదీప్, శివ, మల్లేశ్వరి, చంద్రమోహన్ రెడ్డి, చక్రధర్, అశోక్, గౌతమ్, గంగాధర్,మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువకుడు బీభత్సం..

### అపార్ట్మెంట్లో వాచ్మెన్ పై తీవ్ర స్థాయిలో దాడి.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న రాజహంస అపార్ట్మెంటులో వాచ్మెన్ గా పనిచేస్తున్న శ్రీరాములపై, అదే అపార్ట్మెంట్లో ఉంటున్న శరత్ అనే యువకుడు గంజాయి ముద్దులు శ్రీరాములు పై తీవ్రస్థాయిలో దాడి చేశాడు. ఆ యువకుడు శ్రీరాములపై, దాడి చేస్తే పోలీసులను ఆశ్రయించాడు. నాలుగు రోజులు గడుస్తున్నా ,తనకు న్యాయం జరగలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం జరగాలని తనపై దాడి చేసిన వ్యక్తిని కనీసం స్టేషన్కు కూడా పిలిపించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు, బాధితుడు శ్రీరాములు. తనకు జరిగిన అన్యాయాన్ని ఇంకెవరికి జరగకుండా చూడాలని, తనపై, దాడి చేసిన శరత్ పై, కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశాడు. వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు ను, వివరణ కోరగా ఇరు పార్టీలు, కాంప్రమైజ్ అయ్యారని, ఆరోజు వెళ్లిపోయారని ఎస్ఐ వివరణ ఇచ్చారు.

# ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం కరట్లపల్లి గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్ మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 78 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 30 ఏండ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ 30 ఏండ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు బందారు కదిరప్ప మాదిగలు అన్నారు. ఉద్యమం ఆవిర్భవించిన తరువాత, మందకృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని ధైర్యం కలిగిందన్నారు. ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపో యారన్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30ఏండ్లు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, దాని ద్వారా మాదిగలకు 9శాతం రిజర్వేషన్లు దక్కుతాయన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7న జరిగిన ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు రాజు, లక్ష్మన్న, కరుట్లపల్లి మాజీ సర్పంచ్ రామాంజనేయులు, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ మాదిగ, కమ్మూరు గణేష్, విహెచ్పిఎస్ కలగళ్ల ముత్యాలు, ఎంఎస్పి సత్యమయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.